# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 02.03.2025 | 24 క్యారెట్లు 87,778.00 | కిలో వెండి 1,07,698.00 | 34 ℃ | సంపుటి:3 | సంచిక:131

www.vishalabharati.com


# మట్టిలో కూరుకుపోయారు..!

## టన్నెల్‌లో 8 మంది కార్మికులు మృతి

- 2 చోట్ల ఉన్నట్లు గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్‌తో గుర్తింపు
- శవాలను బయటకు తీసేందుకు తవ్వకాలు
- డీఎన్ఏ పరీక్షలు చేసి కుటుంబసభ్యులకు మృతదేహాల అప్పగింత
- కార్మికులు చనిపోయారని భావిస్తున్నాం
- ఒక్కరూ బతికే అవకాశమే లేదు
- నేడు నలుగురిని తీస్తాం.. తర్వాత మిగతా వారిని
- మంత్రి జూపల్లి సంచలన ప్రకటన
- ఎక్స్‌గ్రేషియో ప్రకటించనున్న సర్కారు
- భయంతో ఇళ్లకు వెళ్లిపోతున్న ఇతర కార్మికులు



*ఎస్సెల్బీసీ టన్నెల్ లో జరిగిన ఘటన విషాదాంతమైంది. వారం రోజులుగా టన్నెల్ లో చిక్కుకున్న 8 మంది కార్మికులు సజీవ సమాధి అయ్యారు. ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యల్లో కీలక ముందడుగు పడింది. గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ సహాయంతో.. సొరంగంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది ఆచూకీని గుర్తించారు. రెండు వేర్వేరు చోట్ల నలుగురు చొప్పున ఉన్నట్లు సహాయక బృందాలు గుర్తించాయి. అయితే వీరంతా ప్రాణాలతో బయటపడే అవకాశాలు లేవని తెలుస్తోంది. 8 మందిని గుర్తించినా పెద్దమొత్తంలో బురద పేరుకుపోవడంతో వారిని బయటకు తేవడం సమస్యగా మారింది.*

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఎనిమిది మంది ప్రాణాలతో ఉండటంపై ఆశలు తక్కువగా ఉన్నాయని, తాము వారంతా బతికి ఉన్నారనే భావిస్తూ, బయటకు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. చిక్కుకుపోయిన వారిలో నలుగురు టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం) బయట భాగంలో.. మరో నలుగురు టీబీఎం కింది భాగంలో ఉన్నట్లు గుర్తించారు. శనివారం దోమలపెంటలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారితో కలిసి సమీక్షలో పాల్గొన్న అనంతరం జూపల్లి మీడియాతో మాట్లాడారు. సహాయక చర్యల్లో చాలా పురోగతి సాధించామని.. ఆదివారం రాత్రి వరకు నలుగురిని, తర్వాత రోజుల్లో టెన్నెల్ కింద చిక్కుకుపోయిన నలుగురిని బయటకు తీసుకొస్తామని పేర్కొన్నారు.టీబీఎం కటింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తయ్యాక, అక్కడ పేరుకుపోయిన మట్టిని తొలగించాకే మిగతా నలుగురిని బయటకు తీసుకొచ్చే అవకాశాలున్నాయి. టీబీఎం వద్ద 24 ఫీట్ల మేర బురదమట్టి

..మిగతా 2 లో

# రేవంత్ పనైపోయింది..!

- పథకాలు అమలు చేయలేకే నాపై విమర్శలు
- కాంగ్రెస్ సర్కారుపై ప్రజా వ్యతిరేకత
- సీఎం స్థాయిలో ఉండి దిగజారుడు వ్యాఖ్యలొద్దు
- నేను ఎవరినీ బెదిరించడం లేదు
- రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడేంత అవివేకిని కాదు
- పదేళ్లలో తెలంగాణకు కేంద్రం నుంచి రూ.10 లక్షల కోట్లు
- రేవంత్ ఆపినా, నేను ఆపినా మెట్రో ఆగదు
- కేంద్రం నిధులిచ్చేందుకు ఒక విధానం ఉంటుంది
- కేసీఆర్, రేవంత్ పాత మిత్రులు
- సీఎం రేవంత్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఫైర్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తనను లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను మళ్లించేందుకే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం నాడు హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన

..మిగతా 2 లో




# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

- ప్రభుత్వ పనులు, ప్రైవేటు నిర్మాణ సంస్థలకూ టీజీఎండీసీ నుంచే సరఫరా
- హైదరాబాద్ 3 వైపులా స్టాక్ పాయింట్లు
- ఇసుక డోర్ డెలివరీకి ఏర్పాట్లు చేయండి
- ఖనిజ బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు
- గనుల శాఖపై సమీక్షలో సీఎం రేవంత్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఇసుక సహా ఇతర ఖనిజాల అక్రమ తవ్వకం, రవాణాపై ఉక్కు పాదం మోపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో గనుల శాఖపై శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడడంతోపాటు ఆదాయం పెరిగిందని.. అధికారులు తొలుత సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరా వంటి

..మిగతా 2 లో



# రంజాన్ మాసం ప్రారంభం

- ఆకాశంలో కనిపించిన నెలవంక
- సంబరాలు చేసుకున్న ముస్లిం సోదరులు
- నేటి నుంచి రంజాన్ ఉపవాసదీక్షలు
- శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్, మాజీ సీఎం కేసీఆర్


**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

దేశంలో ఇస్లాం పవిత్ర రంజాన్ మాసం ఆదివారం(మార్చి 2) నుండి ప్రారంభం కానుంది. శనివారం సాయంత్రం దేశ వ్యాప్తంగా నెలవంక కనిపించడంతో మతపెద్దలు ఈ ప్రకటన చేశారు. ప్రత్యేక ప్రార్థనల కోసం ఇప్పటికే మసీదులు ముస్తాబయ్యాయి. ముఖ్యంగా హైదరాబాద్ పాత బస్తీ సందడిగా మారింది. హైదరాబాద్‌లో ముస్లిం సోదరులు

..మిగతా 2 లో

# మాడు పగిలే ఎండలు

- మూడు నెలలు అధిక ఉష్ణోగ్రతలు
- 46 డిగ్రీలకు పైగా నమోదయ్యే అవకావం
- 125 ఏళ్ల రికార్డు బద్దలయ్యే చాన్స్
- హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరిక



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఈ ఏడాది వేసవి సాధారణాన్ని మించి తీవ్రంగా ఉండనున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉండగా, వడగాలుల ప్రభావం కూడా ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. ఏప్రిల్, మే నాటికి ఉష్ణోగ్రతలు 44 నుంచి 46 డిగ్రీల వరకు

..మిగతా 2 లో



# బ్యాగులు మోయొద్దనడం పెద్ద జోక్

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్ర అదే
- కాంగ్రెస్ కొత్త ఇన్‌చార్జికి ఇది తెల్వదేమో
- రాష్ట్రంలో రేవంత్‌ను తిట్టని వారు లేరు
- కేసీఆర్ మళ్లీ సీఎం అయితేనే అగ్రస్థానంలో తెలంగాణ
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బ్యాగులు మోసి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డిని పక్కన పెట్టుకుని బ్యాగులు మోయొద్దని కాంగ్రెస్ కొత్త ఇన్‌చార్జ్ మీనాక్షి మాట్లాడటం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అప్పట్లో చంద్రబాబుకు బ్యాగులు మోస్తే ఇప్పుడు కాంగ్రెస్ అధిష్ఠానానికి రేవంత్

..మిగతా 2 లో

# నాకు మంత్రి పదవి కావాలి..!

- కేబినెట్ విస్తరణలో రంగారెడ్డి జిల్లాకు అవకాశం ఇవ్వాలి
- కుల సమీకరణాలు అడ్డొస్తే రాజీనామా చేస్తా
- వేరేవాళ్లను నిలబెట్టి గెలిపిస్తా
- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సంచలన వ్యాఖ్యలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కేబినెట్ విస్తరణలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి జిల్లా కోటాలో తనకు మంత్రి పదవి కేటాయించాలని స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లో మల్ రెడ్డి రంగారెడ్డి మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి గెలిచింది తానొక్కడినేనని



..మిగతా 2 లో



# తీన్మార్ మల్లన్నపై సస్పెన్షన్ వేటు


- చర్యలు తీసుకున్న పీసీసీ క్రమశిక్షణా కమిటీ
- పార్టీ లైన్ దాటితే ఎవ్వరైనా సహించేది లేదు
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

2 లో

# కాంగ్రెస్‌లో పదవుల జాతర..!

- సీఎం ప్రకటనతో మొదలైన సందడి
- మంత్రులు, ఎమ్మెల్యేల వద్దకు ఆశావహుల క్యూ
- మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోస్టులకు డిమాండ్
- దేవాలయ కమిటీల కోసం ప్రయత్నాలు స్టార్ట్
- గ్రంథాలయ, వక్ఫ్, ఆత్మ కమిటీలకు కూడా..
- ఈ పోస్టులు భర్తీ చేశాకే లోకల్ బాడీ ఎన్నికలకు..

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



కాంగ్రెస్ పార్టీలో పదవుల జాతర మొదలైనట్లే కనిపిస్తోంది. నామినేటెడ్ పోస్టులను ఈ నెల 10 లోగా భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో జిల్లాల్లో సందడి మొదలైంది. ఖాళీగా ఉన్న రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవులతో పాటు జిల్లా స్థాయి పదవులనూ భర్తీ చేయనున్నారు. సీఎం ప్రకటనతో ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. పదవులు ఆశిస్తున్న వారు మంత్రులు, ఎమ్మెల్యేల వద్దకు క్యూ కడుతున్నారు. జిల్లాల్లో మార్కెట్ కమిటీ పాలక వర్గాలు, దేవాలయాల కమిటీలతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్, డైరెక్టర్ పదవులు ఉంటాయి. వీటితో పాటు వక్ఫ్ బోర్డు జిల్లా పాలక వర్గాలు, ఆత్మ కమిటీలు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పాలక వర్గాలను నామినేషన్ పద్ధతిలో భర్తీ చేసుకునే అవకాశం ఉంది. దీంతో ద్వితీయ శ్రేణి నాయకులు స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రుల వద్దకు క్యూ కడుతున్నారు.

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
02.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# నాకు మంత్రి పదవి కావాలి..!

తరువాయి భాగం: మల్‌రెడ్డి గుర్తు చేశారు. ఒకవేళ కుల సమీకరణాల్లో తనకు మంత్రి పదవి ఇవ్వలేకపోతే జిల్లా అభివృద్ధి కోసం అవసరమైతే రాజీనామా చేస్తానన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర జనాభాలో అధికంగా ఉన్న రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి ఉండాలని చెప్పారు. కుల సమీకరణాలు అడ్డొస్తే తాను రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తరపున ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి మరొకరిని గెలిపిస్తానన్నారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రం అన్యాయం చేయొద్దని కోరారు. పార్టీలోకి ఎవరైనా వస్తే వారికి గౌరవం ఇవ్వాలి కానీ పదవులు ఇవ్వొద్దన్నారు. ఇటీవల పార్టీలోకి వచ్చిన కొందరికి మంత్రి పదవులు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ కోసం కష్టపడిన వారిని పక్కనపెట్టడం సరికాదని సూచించారు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త ఇంఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్ నియమితులైన తర్వాత మంత్రి వర్గ విస్తరణపై చర్చ జోరందుకుంది. ఈ నేపథ్యంలో మంత్రి పదవి కోసం పోటీపడుతున్న నేతలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. మంత్రి పదవి ఆశిస్తున్న వారిలో మల్‌రెడ్డి ముందు వరుసలో ఉన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే మల్‌రెడ్డి ఒక్కరే గెలవడంతో ఆయనకు మంత్రి పదవి ఖాయమని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌తో పాటు కొత్త రంగారెడ్డి జిల్లా నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి ఒక్కరే కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు.

# రేవంత్ పనైపోయింది..!

తరువాయి భాగం

మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అబద్ధాలు చెప్పినంత మాత్రాన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత తగ్గదని కిషన్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. వాస్తవాకు విరుద్ధంగా బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని రేవంత్ పై మండిపడ్డారు.
రాష్ట్రాలకు కేంద్రం నిధులు ఇవ్వడంలో ఒక విధానం ఉంటుందన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. తెలంగాణలో కేంద్రం చేపట్టిన రూ. 10 లక్షల కోట్ల విలువైన పనులను ఇప్పటికే వివరించామని తెలిపారు. తాను ఇతర కేంద్రమంత్రులను బెదిరించానని దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. కేంద్ర పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సీఎంలకు ఎన్నో లేఖలు రాశానని కిషన్ రెడ్డి తెలిపారు. సీఎంలతో సంబంధం లేకుండా రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే వ్యక్తిని తానని కిషన్ రెడ్డి చెప్పారు. దేశంలో నిర్మించే 7 టెక్స్‌టైల్ పార్కుల్లో ఒకటి తెలంగాణకు తెచ్చినట్లు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2ను కేంద్రం ఆలస్యం చేయదని చెప్పారు. రేవంత్ ముఖం చూసో.. తాను వద్దంటున్నాననో మెట్రో ఆగదని స్పష్టం చేశారు కిషన్ రెడ్డి.
తెలంగాణకు ఆర్ఆర్ఆర్‌ను కేంద్రం మంజూరు చేసిందని కిషన్ రెడ్డి తెలిపారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం.. బీజేపీపై ఆరోపణలు చేస్తుందని కేంద్రమంత్రి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, రేవంత్‌పై అసంతృప్తి.. ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. బీజేపీని బ్లాక్ మెయిల్ చేసినంత మాత్రాన రేవంత్ రెడ్డి మీద వ్యతిరేకత పోదని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. హామీల అమలును పక్కకు పెట్టి బీజేపీపై ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు చేశారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్నారు ఏమైందో చెప్పాలని డిమాండ్ చేశారు. డిసెంబర్‌లోపు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. ఏమైందని ప్రశ్నించారు. విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డులు ఏమయ్యాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్న పనుల ప్రతిపాదనలను సంబంధిత కేంద్రమంత్రులకు ఇచ్చానని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# మట్టిలో కూరుకుపోయారు..!

తరువాయి భాగం

ఉందని, అది 450 అడుగుల మేర ముందుకు వచ్చిందని జూపల్లి వెల్లడించారు. మిషిన్ కటింగ్ కూడా వేగంగా జరుగుతోందని తెలిపారు. సహాయక చర్యల్లో 11 ఏజెన్సీలు పనిచేస్తున్నాయని చెప్పారు. ఇలాంటి ప్రమాదాలు గతంలో జరిగితే సందర్భనకు వెళ్లాలనుకున్న విపక్ష నేతలను గత ప్రభుత్వాలు హౌజ్ అరెస్టు చేయించాయని.. తాము ప్రతి ఒక్కరికి సహాయక చర్యలను పరిశీలించడానికి అవకాశమిచ్చామని చెప్పారు. 200 కిలోమీటర్ల టన్నెళ్లు తవ్వామని చెప్పుకుంటున్న వారు ఎస్ఎల్‌బీసీలో ఆ మిగతా 9కి.మీ ఎందుకు పూర్తి చేయలేదు? బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి ప్రశ్నించారు. గత ప్రభుత్వంలోనే ఈ ప్రాజెక్టును పూర్తిచేసి ఉంటే ఈ ఘటన జరిగి ఉండేది కాదన్నారు. కాగా ఇక్కడ.. జీఎస్ఐ సర్వే తర్వాత మాత్రమే పనులు



పునఃప్రారంభించామని స్పష్టం చేశారు. కాగా సహాయక చర్యల్లో ఇప్పటికే 14మంది ర్యాట్ ఫిల్లింగ్ మైనర్స్ పాల్గొంటుండగా.. మరో 16మందిని ఢిల్లీ నుంచి రప్పించాలని అధికారులను మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. టీబీఎం మిషిన్ భాగాలను టన్నెల్ నుంచి బయటకు పంపించే ప్రక్రియను ముమ్మరం చేశామని, ఇందుకు మధ్యప్రదేశ్ నుంచి మరో 14మంది ప్లాస్మాకట్టర్లను రప్పించినట్లు ఉత్తమ్‌కు అధికారులు వివరించారు.
మట్టిని వెలికితీస్తున్న సింగరేణి కార్మికులు టన్నెల్ నుంచి నీళ్ల తొలగింపు ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. అందులో పేరుకుపోయిన మట్టిని తీయడానికి చాలా సమయం పడుతోంది. మట్టి తీస్తున్నాకొద్దీ ఊటనీరు వస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. షిఫ్టుకు 60 కార్మికుల చొప్పున సింగరేణి నుంచి వచ్చిన 200 మంది కార్మికులు మట్టి తవ్వకం, బురద తొలగింపు పనులు చేస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో దాదాపు ఐదు మీటర్ల మేర బురద పేరుకుపోయింది. కొన్నిచోట్ల అది గట్టిగా మారింది. ఇప్పటిదాకా దాదాపు రెండు మీటర్ల మేర మాత్రమే తవ్వగలిగారు. బురదను బయటకు తీసుకువచ్చేందుకు కంటెయినర్లు చాలా తక్కువగా ఉన్నాయి. మాన్యువల్ పద్ధతిలో కార్మికులు బురదను నింపుతుండటంతో చాలా సమయం పడుతోంది. ఇప్పటికే అందులో ఒక ఎక్స్‌కవేటర్, రెండు బాబ్ క్యాట్ యంత్రాలు ఉండగా శనివారం ఒక భారీ ఎక్స్‌కవేటర్‌ను టన్నెల్‌లోపలికి తీసుకెళ్లారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదానికి భయపడి కార్మికులంతా తమ సొంత ఊర్లకు వెళ్లిపోతున్నారు. వారికి మూడు నెలల వేతనాలను కంపెనీ చెల్లించాల్సి ఉన్నట్లు తెలిసింది.

# రంజాన్ మాసం ప్రారంభం

తరువాయి భాగం

శనివారం సాయంత్రం పవిత్ర రంజాన్ మాసం ఆరంభ సంబరాలు చేసుకున్నారు. మక్కా మసీదుతోపాటు లాడ్‌బజార్ సమీప మహబూబ్‌చౌక్ (ముర్గీచౌక్) మసీదులను శోభాయమానంగా అలంకరించారు. శనివారం రాత్రి 7.30 గంటలకు ఆకాశంలో నెలవంక కనిపించడంతో మక్కామసీదు నుంచి రంజాన్ మాసం సైరన్ మోతలు వినిపించాయి. రాత్రి 9.30 గంటలకు తరావీ నమాజ్‌ను ఆ మసీదు కతీబ్ మౌలానా హఫీజ్ రిజ్వాన్ కురేషి నిర్వహించారు. ఆదివారం నుంచి రంజాన్ ఉపవాసదీక్షలు ప్రారంభమవుతాయి. పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానుండటంతో, హైదరాబాద్ సహా దేశంలోని ప్రముఖ నగరాల్లోని వ్యాపార సంస్థలు, రెస్టారెంట్లు తమ సన్నాహాలను ముమ్మరం చేశాయి. రంజాన్ మాసంలో ముస్లింలు కఠినమైన ఉపవాసాలను పాటిస్తారు. సాయంత్రం నుండి తెల్లవారుజాము వరకు నీరు కూడా తాగరు.

**సీఎం రేవంత్, కేసీఆర్ శుభాకాంక్షలు**

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లింలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మానవ సేవ చేయాలనే సందేశాన్ని రంజాన్ సమస్త మానవాళికి అందిస్తుందన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు మాజీ సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. లౌకికవాద స్ఫూర్తితో గంగాజమున వారసత్వాన్ని కొనసాగిద్దామని శనివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మాడు పగిలే ఎండలు

తరువాయి భాగం

చేరొచ్చని అంచనా వేసింది.
1901 నుంచి 2025 వరకు గల గణాంకాలను పరిశీలిస్తే, ఈ ఏడాది వేసవి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు పేర్కొన్నారు. ముఖ్యంగా దక్షిణ, మధ్య తెలంగాణతో పాటు, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే సూచనలు ఉన్నాయి. ఉత్తర, దక్షిణ తెలంగాణలో రాత్రిపూట ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే రెండు డిగ్రీలు పెరగొచ్చని వెల్లడించారు. గత 125 ఏళ్లలో గాలిలో తేమ శాతం తగ్గిపోయినట్లు కూడా వాతావరణ శాఖ పేర్కొంది.వేసవి ఇంకా మొదలవకముందే సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఫిబ్రవరి మొదటి వారం నుంచే ఎండలు దంచికొడుతుండగా, ఉదయం 78 గంటలకే భానుడు దహనతపన సృష్టిస్తున్నాడు. మధ్యాహ్నం సమయాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా ఉంటాయని భారత వాతావరణ శాఖ (IMD) స్పష్టం చేసింది.



# మతి లేని మహిళ పట్ల మానవత్వం చూపించిన కానిస్టేబుల్

- 108 లో వరంగల్ ఎంజీఎంకు తరలింపు
- బ్లూ కోట్ కానిస్టేబుల్ వెంకన్నను అభినందించిన ఎస్సై సాయిబాబు

విశాలభారతి,భీమదేవరపల్లి :

ముల్కనూరు మహిళా సహకార డెయిరీ సమీపంలో మతిస్థిమితం లేని మహిళ సొమ్మసిల్లి పడిపోగా బ్లూ కోట్ కానిస్టేబుల్ పరికి వెంకటేశ్వర్లు తక్షణమే స్పందించి మానవత్వం చాటుకున్నాడు. వివరాల్లోకి వెళితే పరికి వెంకటేశ్వర్లు విధి నిర్వహణలో భాగంగా ముల్కనూరు మహిళా సహకార డెయిరీ దగ్గర మహిళ రోడ్డు పక్కన సొమ్మసిల్లి పడిపోయి ఉంది. పరిస్థితి విషమంగా ఉండడంతో వెంటనే అత్యవసర చికిత్స నిమిత్తం 108 లో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రురాలి వద్ద ఉన్న సంచిలో ఆధార్ కార్డు వివరాల ప్రకారం మైలారం అలివేల పేరుతో మహబూబ్ నగర్ జిల్లా, గోపాల్ పేట మండలం, కొంకలా పల్లె గ్రామం చిరునామా ఉంది. ఆధార్ కార్డు చిరునామా ఆధారంగా అక్కడి పోలీస్ స్టేషన్ కు సమాచారం అందిస్తామని ముల్కనూర్ ఎస్సై నంద్రు సాయిబాబు తెలిపారు. సకాలంలో చికిత్స కోసం ఆసుపత్రికి తరలించిన కానిస్టేబుల్ వెంకటేశ్వర్లును ఆయన అభినందించారు.

# తీన్మార్ మల్లన్నపై సస్పెన్షన్ వేటు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కుమార్‌పై కాంగ్రెస్ పార్టీ సస్పెన్షన్ వేటు వేసింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన సర్వేపై అనుచిత వ్యాఖ్యలతో పార్టీ విధానాలను ఉల్లంఘించడం, ఇందుకు సంబంధించి పార్టీ జారీ చేసిన షోకాజ్ నోటీసుకు సమాధానం ఇవ్వకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. తీన్మార్ మల్లన్న కులగణన సర్వే సహా కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలను, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను విమర్శించడంతోపాటు ఒక సామాజికవర్గాన్ని లక్ష్యంగా చేసుకుని మాట్లాడిన తీరుపై పార్టీ నాయకత్వానికి పలు ఫిర్యాదులందాయి. దీంతో టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఫిబ్రవరి 5న ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. దీనికి వారం రోజుల్లో (ఫిబ్రవరి 12లోగా) రాతపూర్వకంగా సమాధానం చెప్పాలని క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జి.చిన్నారెడ్డి ఆదేశించారు. అయితే ఫిబ్రవరి నెలాఖరు దాకా మల్లన్న నుంచి కమిటీకి ఎలాంటి సమాధానం అందలేదు. అంతేకాకుండా షోకాజ్ నోటీసును ఖాతరు చేయకుండా ప్రభుత్వంపై, కాంగ్రెస్ పార్టీపై విమర్శలను మల్లన్న కొనసాగించారు. దీనిని తీవ్రంగా పరిగణించి ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు పేర్కొంటూ చిన్నారెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

**గీత దాటితే వేటే: పీసీసీ చీఫ్**

ఎమ్మెల్సీ మల్లన్న సస్పెన్షన్‌పై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలు చేశారని, పైగా పార్టీ శిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులకు వివరణ ఇవ్వలేదని, అందుకే క్రమశిక్షణా చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. 'పార్టీ లైన్ ఎవరు దాటినా ఊరుకునేది లేదు. మల్లన్నను ఎన్నోసార్లు హెచ్చరించాం. బీసీ కుల గణన ప్రతులను చించడంపై ఏఐసీసీ సీరియస్ అయ్యింది. మల్లన్న చేసిన వ్యాఖ్యలు చాలా తప్పు. పార్టీ లైన్ దాటితే ఎవ్వరినీ వదలిపెట్టమని హెచ్చరించారు.



# రంజాన్ మాసం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- సోదరభావంతో పండుగ జరుపుకొనుటకు అందరు సహకరించాలి.
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట,విశాలభారతి;

పవిత్రమైన రంజాన్ మాసం ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశమందిరంలో రంజాన్ మాసం ఏర్పాట్లు పై అధికారులతో, ముస్లిం మత పెద్దలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముస్లిం మతపెద్దలకి, ప్రజలకి ముందుగా రంజాన్ మాస శుభాకాంక్షలు తెలుపుతూ మార్చి 2 నుండి మొదలయ్యే రంజాన్ మాసం సందర్భంగా ప్రతి గ్రామం లో, మున్సిపల్ వార్డు లలో మసీదు,ఈద్గాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని, మురికి కాల్వలో ఉన్న చెత్త తొలగించి దోమలు లేకుండా స్ప్రే చేయాలని అధికారులకు సూచించారు.
ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలుకాపాడుకొనుటకు , ట్రాఫిక్ నియంత్రణ కొరకు పోలీస్ శాఖ అధికారులు పకడ్బంది బందోబస్త్ ఏర్పాటు చేయాలని సూచించారు. హిందూ ముస్లిం సోదరులు కలిసి మెలిసి పవిత్రమైన రంజాన్ మాసం సోదరభావంతో జరుపుకునేలా మత పెద్దలు, శాంతి (పీస్ )కమిటీ సభ్యులు సహకరించాలని కోరినారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వరావు, జిల్లా మైనార్టీ అధికారి జగదీశ్వర్ రెడ్డి, డి యం హెచ్ ఓ కోటాచలం, ఆర్డీఓ లు వేణుమాధవ రావు, సూర్యనారాయణ, శ్రీనివాసులు, డిఎస్పీ రవి, మున్సిపల్ కమిషనర్లు, మత పెద్దలు, ఇమామ్ లు,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో పదవుల జాతర..!

తరువాయి భాగం

**కష్టపడ్డ వారికే అవకాశం..**

పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి నిన్న జరిగిన సమావేశంలో క్లారిటీ ఇచ్చారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ సారి పదవుల కేటాయింపు ఆసక్తికరంగా మారింది. నామినేటెడ్ పదవులు పొందిన వాళ్లు స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సి ఉంటుంది. అలా సత్తా ఉన్న వారికే పదవులు దక్కే అవకాశం ఉందనే టాక్ ఉంది. ఎంపిక కూడా చాలా జాగ్రత్తగా సామాజిక సమీకరణాలు అంచనా వేస్తూ ఉండే అవకాశం ఉంది. ఏది ఏమైనా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత జిల్లాల స్థాయిలో జరగబోయే నామినేటెడ్ పోస్టుల భర్తీకి ప్రాధాన్యం ఏర్పడింది.

# బ్యాగులు మోయొద్దనడం పెద్ద జోక్

తరువాయి భాగం

బ్యాగులు మోస్తున్నాడని ఆరోపించారు. మంచి మైక్‌లో చెప్పాలి, చెడు చెవిలో చెప్పాలంటున్న రేవంత్ ఒక్క మంచి పని కూడా చేయలేదు కాబట్టే ఎవరూ మైక్‌లో చెప్పడం లేదని ఎద్దేవా చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డితో పాటు సుమారు 500 మంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలకు కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి కేటీఆర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేవంత్‌ను తిట్టని వారే లేరన్నారు. కేసీఆర్ అప్పు చేసి సంపద సృష్టించి ప్రజలకు పంచారని, రేవంత్ లక్షల కోట్ల అప్పులు చేసి రాహుల్ గాంధీ ఖాతాలోకి పంపించడమే పనిగా పెట్టుకున్నాడని ఆరోపించారు. రాబోయే పంచాయతీ, ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కొల్లాపూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడటం అత్యంత దుర్మార్గమని.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేటీఆర్, హరీశ్ రావు వేర్వేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు.కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తుందని కేటీఆర్ అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆయనే శ్రీరామరక్ష. గులాబీ జెండా ఎగిరితేనే తెలంగాణ గెలుస్తుందని పేర్కొన్నారు. 'రైతులకు రుణమాఫీ కాలేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు. పెన్షన్లు పెంచలేదు. ఆడబిడ్డలకు తులం బంగారు ఇవ్వలేదు. ఒక్క కొత్త పథకమూ ప్రారంభించలేదు. కానీ ఏడాదిలో రూ.లక్షన్నర కోట్ల అప్పు చేశారు. కేసీఆర్ హయాంలో ప్రశాంతంగా ఉన్న తెలంగాణ.. కాంగ్రెస్ పాలనలో విధ్వంసం, అరాచకాలతో కుప్పకూలింది. హైడ్రా, మూసీ పేరిట కూల్చివేతలతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని దెబ్బతీశారు. రంగారెడ్డిపాలమూరు ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తయ్యాయి. మిగిలిన 10 శాతం పనులు చేస్తే చేవెళ్లకు నీళ్లొస్తాయి. కేసీఆర్‌కు పేరొస్తుందనే అసూయతో ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. వీరిపాలనలో 450 మంది రైతులు, ఆటో డ్రైవర్లు, చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. కేసీఆర్ పాలనలో నీళ్లు, నిధులు, నియామకాలన్న తెలంగాణ ఉద్యమ నినాదం సాకారమైంది. ఇంటింటికీ మంచి నీళ్లు, పొలాలకు సాగునీరు తెచ్చాం. కాళేశ్వరంతో పాటు మిగతా సాగునీటి పథకాలతో వరి ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిచాం' అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

తరువాయి భాగం

అంశాలపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు తెలంగాణ మినరల్ డెవల్‌పమెంట్ కార్పొరేషన్ (టీజీఎండీసీ) నుంచే ఇసుక సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే ప్రైవేటు సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీఎండీసీనే సరఫరా చేయాలన్నారు. తక్కువ మొత్తంలో వినియోగించుకునే వారి కోసం హైదరాబాద్‌కు మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లను పెట్టాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న చిన్న ఖనిజ బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలన్నారు. ఇసుక డోర్ డెలివరీకి ప్రత్యేక యాప్‌ను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో టీజీఎండీసీ ఛైర్మన్ అనిల్‌కుమార్, ఎండీ సుశీల్‌కుమార్, సీఎం సలహాదారు శ్రీనివాసరాజు, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, రాష్ట్ర గనుల శాఖ డైరెక్టర్ శశాంక, ముఖ్య కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.



ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం ఇప్పుడు రియాలిటీకి ఊతమివ్వనుంది. సుదీర్ఘ కాలంగా ఎలాంటి రిజిస్ట్రేషన్లకు నోచుకోలేని 25లక్షల అనధికార ప్లాట్లకు గుర్తింపు రానుంది. ఆదాయం సమకూర్చుకునేలా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన... అనధికారి లే అవుట్లు, అనుమతుల్లేని ప్లాట్లకు ఇదొక వరంగా మారనుంది. ఒకసారి ఎల్ఆర్ఎస్ ద్వారా ప్రభుత్వానికి ఫీజులు చెల్లించడం ద్వారా ఇన్నాళ్లు ఎలాంటి పత్రాలు లేకుండా, రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు లేక, చెరువులు, కుంటల పేరిట ఎన్ఓసీల ఇబ్బందులు అన్ని తొలగిపోనున్నాయి. అదేవిధంగా ప్రభుత్వ గుర్తింపుతో ఆర్థిక వెసులుబాటు కోసం బ్యాంకు రుణాలు పొందే వీలు కలగనుంది. ఇన్నాళ్లు భవిష్యత్ అవసరాలకు సాయపడుతుందనే ఉద్దేశ్యంతో... జీపీ, అనధికారిక లే అవుట్లలలో తక్కువ ధరకు కొనుగోలు చేసి పెట్టుబడిగా ఉంచుకున్న ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ ఆమోదంతో మార్కెట్ రేటుకు విక్రయించుకునే వెసులుబాటు దొరకనుంది. అదేవిధంగా భవిష్యత్‌లో అన్ని అనుమతులతో అందమైన భవనాలను నిర్మించుకునే అవకాశం కూడ రానుంది. దీంతో అనధికారిక ప్లాట్లతో రియల్ ఎస్టేట్ రంగానికి పట్టుకున్న మురికి ఎల్ఆర్ఎస్‌తో శుభ్రం కానుంది.



# రియాలిటీకి ఎల్ఆర్ఎస్ ఊతం




### క్రమబద్ధీకరణతోపాటు రిజిస్ట్రేషన్...

ఎలాంటి లింకు డాక్యుమెంట్లు లేకున్నా... అనధికారిక ప్లాట్ల క్రమబద్ధీకరణ, రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకునే విధంగా ప్రభుత్వం విధివిధానాలు రూపొందించింది. ప్రీ-రిజిస్ట్రేషన్ విధానంలో ఎల్ఆర్ఎస్-2020 దరఖాస్తుదారులతోపాటు, కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి కూడా అవకాశం ఉండేలా చర్యలు చేపట్టింది. లింక్ డాక్యుమెంట్లు లేని ప్లాట్లకు ఊరట కలిగించేలా నూతన విధానం ద్వారా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పూర్తి చేయనుండటం రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఆ రంగంపై ఆధారపడ్డ వారంతా సంబరపడుతున్నారు.

## ప్రభుత్వ నిర్ణయంతో క్రయవిక్రయాలపై కదలిక

## 25లక్షల అనధికారిక ప్లాట్లకు ప్రభుత్వ గుర్తింపు

## ఎల్ఆర్ఎస్‌తో ఖజానాకు భారీ ఆదాయం

## వినియోగదారుడికి దక్కనున్న రియాల్టీ ప్రయోజనాలు



విశాలభారతి, హైదరాబాద్ :

రాష్ట్రంలో గత కొంతకాలంగా రియల్ ఎస్టేట్ రంగం పడకేసింది. గడిచిన ఏడాది కాలంగా అమ్మకాలు, కొనుగోళ్లు లేక విలవిలలాడిపోతుంది. ఇక అధికారంలోకి రావడంతోనే కూల్చివేతలతో ప్రభుత్వం రియాల్టీ నడ్డి విరిచేలా వ్యవహారించింది. ఇలా గడిచిన రోజులన్నీ రియాలిటీ పాలిట శాపంలా మారి ఈ రంగంపై ఆధారపడిన వారికి ఉపాధి లేకుండా చేసింది. ఇక ప్రభుత్వ వైఖరితో విసిగి వేసారిపోయిన ఎంతో మంది రియల్టర్లు కూడా కొత్త ప్రాజెక్టుల జోలికి వెళ్లకుండా... పేరుకుపోయిన ఇన్వెంటరీ, పెండింగ్ నిర్మాణ పనుల పూర్తి చేసి అదనపు భారం పడకుండా జాగ్రత్త వహిస్తూ వచ్చారు. ఈ నేపథ్యం లోనే మార్కెట్ పడిపోలేదనీ, లక్ష కోట్ల పెట్టుబడులతో హైదరాబాద్ కేంద్రంగా కంపెనీలు వస్తున్నాయని, రియల్ ఎస్టేట్ జోరుగా సాగుతుందని ప్రచారం చేసిన క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులతో ఇప్పటికీ కొట్టుమిట్టాడుతూనే ఉన్నా... ఎల్ఆర్ఎస్ పేరిట ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఇన్నాళ్లు పడకేసిన రిజిస్ట్రేషన్లు, భవన నిర్మాణ అనుమతులు, నిర్మాణ కార్యకలాపాలతో మార్కెట్‌లో కదలిక రానుంది. అయితే గడిచిన రెండు నెలలుగా రిజిస్ట్రేషన్లు పెరుగుతున్నా... మార్కెట్లో ఉన్న స్తబ్ధత పూర్తిగా సమసిపోలేదు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పథకాన్ని 25శాతం రాయితీ ప్రకటించడంతో మళ్లీ నాన్ అగ్రికల్చర్తో పాటు అగ్రికల్చర్ భూముల లావాదేవీలు మరింత పెరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేస్తున్నది. అదే సమయంలో భూముల ధరలకు మళ్లీ రెక్కలు వచ్చేందుకు దోహదపడుతుందని రియల్టర్లు అభిప్రాయపడుతున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా అనధికారిక లే అవుట్లలో కొనుగోలు చేసి, జీపీ అనుమతులతో నిర్మించిన వెంచర్లు వేలల్లో ఉన్నాయి. వీటిలో కొనుగోలు చేసిన ప్లాట్లపై ఇన్నాళ్లు నిషేధం విధించడంతో... 25.6లక్షల ఓపెన్ ప్లాట్లలో క్రయవిక్రయాలు నిలిచిపోయాయి. ఇంకొకరి అమ్ముకునే వీల్లేక, వాటిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టే అవకాశం లేక ఎంతో మంది ఇబ్బంది పడ్డారు. ముఖ్యంగా అనధికారిక ప్లాట్లలో నిర్మాణాల పేరిట జరిగే వేధింపులతో ఎంతో మంది ఓపెన్ ప్లాట్లను కలిగి ఉన్న వారు కూడా సొంతింటిని నిర్మించుకోలేక ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నారు. ఇలాంటి తరుణంలో ప్రభుత్వం అమలు చేస్తున్న వెంచర్ల క్రమబద్ధీకరణ ప్రక్రియ రాష్ట్ర రియాలిటీని సానుకూల ప్రభావం చూపనుంది.

### ఆదాయంతోపాటు మార్కెట్లో కదలిక

2023– 24 ఆర్థిక సంవత్సరంలో రూ.14,588.06 కోట్ల ఆదాయం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా రాష్ట్ర ఖజానాకు చేరింది. 2024–25లో ప్రభుత్వం రూ.18,229 కోట్ల లక్ష్యాన్ని పెట్టుకున్నది. అయితే, ఇప్పటివరకు వచ్చిన రూ.11 వేల కోట్ల ఆదాయం వచ్చింది. మార్చి నెలాఖరు వరకు మరో రూ.4 వేల కోట్ల నుంచి రూ.5 వేల కోట్లు వచ్చే అవకాశం ఉందనీ ప్రభుత్వం భావిస్తోంది. దీంతో రూ.15 వేల నుంచి 16 వేల కోట్ల లోపే ఆదాయం పరిమితం అవుతుంది. అయితే ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకునే క్రమంలో తీసుకువచ్చిన ఎల్ఆర్ఎస్ కొత్త ఆర్థిక సంవత్సరంలో రిజిస్ట్రేషన్లు పెరుగుతాయని అంచనా వేస్తోంది. ఫలితంగా ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉందని లెక్కలు వేసుకుంటోంది. అనధికారిక లేఅవుట్ల కారణంగా లక్షల్లో ఓపెన్ ప్లాట్ల డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్లు కావడం లేదు. ఇప్పటికే రాష్ట్రంలో 26 లక్షలపైన ప్లాట్లు పెండింగ్లో ఉన్నాయి. వీటన్నింటిని క్రమబద్ధీకరించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తే.. ఒక్కసారిగా రిజిస్ట్రేషన్లు పెరగడంతోపాటు, క్రయవిక్రయాల్లోనూ కదలిక వచ్చి, రియాలిటీ ప్రభావిమయ్యే అవకాశం ఉంటుందని భావిస్తోంది. దీంతోపాటు ప్రభుత్వానికి కూడా అంచనాలకు మించి ఆదాయం సమకూరనుంది.

### నిబంధనలు ఇవే...

- 26 ఆగస్టు 2020కు ముందు వేసిన అనుమతి లేని లే ఔట్లకు మాత్రమే పథకం వర్తిస్తుంది. లేఅవుట్‌లోని మొత్తం ప్లాట్లలో కనీసం 10 శాతం ఇప్పటికే విక్రయించి ఉండాలి. అలాంటి లేఅవుట్‌లో ఇప్పటికే రూ.1000 లేదా రూ. 10000 ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకున్న వారితోపాటు, ఇప్పటివరకు ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకోని ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవచ్చు.
- లే ఔట్ ప్రాంతంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఫీజును చెల్లించాలి. ప్లాట్లకు సంబంధించిన వివరాలను సబ్ రిజిస్ట్రార్ ప్రాసెసింగ్ కోసం ఎల్ఆర్ఎస్ పోర్టల్‌కు పంపుతారు. రిజిస్ట్రేషన్ చేసే ముందు సంబంధిత లేఅవుట్ లేదా ప్లాటు చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, నిషేధిత భూముల్లో లేదని నిర్ధారణ చేసుకుంటే సరిపోతుంది.
- మార్చి నెలాఖరులోగా లోపు ఫీజు చెల్లించిన వారికి క్రమబద్ధీకరణ ఫీజు, ఓపెన్ స్పేస్ ఛార్జీల్లో 25 శాతం రాయితీ లభించనుంది. ఇప్పటికే కొంత ఫీజు చెల్లించి ఉంటే మిగిలిన మొత్తంలో రాయితీతో ఆ మొత్తాన్ని చెల్లించుకునే అవకాశం కల్పించారు.
- 2020 ఆగస్టు 26 కంటే ముందు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అభివృద్ధి చేసి అందులో 10 శాతం ప్లాట్లను విక్రయించిన వాటినే అక్రమ లేఅవుట్‌గా పరిగణిస్తున్నారు. డ్రైనేజీ, కరెంటు స్తంభాలు, కంకర, బీటీ రోడ్లు లాంటి మౌలిక వసతులు తప్పనిసరి. ఇలాంటి లేఅవుట్ లలో ప్లాట్లకు మాత్రమే అవకాశం ఉంది.
- ఎల్ఆర్ఎస్ కింద ఇప్పటికే దరఖాస్తు చేసినవీ లేదా కొత్తగా చేయనున్న అన్ని ఓపెన్ ప్లాట్లు(లింకు డాక్యుమెంట్లు ఉన్నవీ లేనివీ) కొత్త మాడ్యూల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించింది.
- రిజిస్ట్రేషన్ శాఖ పోర్టల్‌లో ఎల్ఆర్ఎస్ ప్రీరిజిస్ట్రేషన్ పేరిట ప్రత్యేక లింకును అందుబాటులోకి తీసుకువచ్చింది. లాగిన్ ప్రక్రియ పూర్తిచేసుకుని, ప్లాటు రిజిస్ట్రేషన్‌కు అవసరమైన వివరాలు నమోదు చేయాలి. అక్కడ ప్లాటు వివరాలు, పూర్తి మార్కెట్ విలువ, స్టాంపుడ్యూటీ, బదిలీ డ్యూటీ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ఫీజు తెలిసిపోతుంది.
- ఎల్ఆర్ఎస్2020 పథకం కింద గతంలో దరఖాస్తు చేశారా? లేదా? అనే వివరాల ద్వారా మొత్తం ఫీజు ఆన్‌లైన్లోనే చెల్లించుకోవచ్చు.
- ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన తరువాత ఆ రసీదు డౌన్‌లోడ్ చేసుకోవాలి.
- ఒకవేళ గతంలో దరఖాస్తు చేసి ఉంటే.. 'ఎస్' అనే అప్షన్ ఎంచుకోవడంతో ఎల్ఆర్ఎస్ పోర్టల్ కనిపిస్తోంది. అక్కడ సంబంధిత దరఖాస్తు నంబర్ వివరాలు నమోదు చేసి ఫీజులు చెల్లించుకోవచ్చు.

## తాటి చెట్టు మీద నుండి పడ్డ గీత కార్మికుడి నీ పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**విశాల భారతి-రాయపర్తి :**

గత ఆదివారం రోజు సాయంత్రం రోజువారి వృత్తిలో భాగంగా రాయపర్తి మండలంలో కొండాపురం గ్రామంలోని కోల రాకేష్ తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తున్న క్రమంలో పట్టుతప్పి కిందపడ్డాడు,అక్కడే ఉన్న స్థానికులు ఇంటికెత్తుకొచ్చి చికిత్స కోసం వరంగల్ లో ములుగు రోడ్డు లో ఉన్న ఒక ప్రైవేట్ హాస్పిటల్ నందు జాయిన్ చేశారు, డాక్టర్ పరీక్షల అనంతరం భుజం దగ్గర బొక్క రెండు చోట్ల విరిగింది అని ఆపరేషన్ చేశారు,అనంతరం శుక్రవారం డిశ్చార్జి చేశారు.ఈ విషయం తెలుసుకున్న పాలకుర్తి కాంగ్రెస్ నాయకులు కాకిరాల హరిప్రసాద్ ఈదులకంటి వీందర్ రెడ్డి , హామ్య నాయక్ ఎనగందుల మురళి ,ఖదీర్ ,రాజు ,యాకయ్య ,సుమన్, తేరాల సదానదం,కనుకుంట్ల లక్ష్మీనారాయణ, జక్కుల కొమరి,తేరాల యాకయ్య,మేడి కుమారస్వామి,బాధితున్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.

## ఈనెల 5న లయన్స్ క్లబ్ జోన్ సోషల్ సమావేశం



ఆమనగల్లు,విశాలభారతి :ఈనెల 5న లయన్స్ క్లబ్ జోన్ సోషల్ సమావేశం సిక్కిం రాష్ట్రంలోని గాంగ్ టాక్లో నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సంపతి జనార్దన్ రెడ్డి, లయన్స్ క్లబ్ పి ఆర్ ఓ పాష తెలిపారు. జోన్ సోషల్ సమావేశంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, లయన్స్ క్లబ్ ఆఫ్ కందుకూరు, లయన్స్ క్లబ్ ఆఫ్ బాలాజీ నగర్, లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి క్లబ్ ల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొనున్నట్లు తెలిపారు. 2024 - 2025 సంవత్సరంలో చేపట్టే సేవా కార్యక్రమాలు చేపట్టే కార్యక్రమాలను నివేదించాలని క్లబ్ జోన్ చైర్మన్ సంపతి జనార్దన్ రెడ్డి తెలిపారు. ఈ జోన్ సోషల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎల్సిఐఎఫ్ కోఆర్డినేటర్ జి. చెన్న కిషన్ రెడ్డి, రామ్ రెడ్డి లయన్ ఐ ఆసుపత్రి చైర్మన్ లయన్ డాక్టర్ దామోదర్ రెడ్డి, లయన్ జూలూరి రమేష్ బాబు హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ జోన్ సమావేశానికి క్లబ్ ల సభ్యులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పాషా జోన్ చైర్మన్ సంపతి జనార్దన్ రెడ్డిలు తెలిపారు.



## బాబ్లీ ప్రాజెక్టు నుండి దిగువకు నీటి విడుద

**బాల్కొండ, విశాలభారతి:**

మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్టు నుంచి దిగువన ఉన్న తెలంగాణకు మహారాష్ట్ర, తెలంగాణ ఉభయ రాష్ట్రాల అధికారులు నీటిని విడుదల చేశారు.సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ప్రతి సంవత్సరం మార్చి ఒకటో తేదీన తాగునీటి అవసరాల నిమిత్తం 0.6 టీఎంసీ నీళ్లను బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా అధికారులు శనివారం బాబ్లీ ప్రాజెక్టు నుంచి దిగువకు 0.6 టీఎంసీ నీళ్లను వదిలారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ యూజీడీ ఈఈ ఇ.వెంకటేశ్వర్లు, ఎస్సారెస్పీ ఈఈ ఎం.చక్రపాణి, డిప్యూటీ ఇంజనీర్ నాందేడ్ ప్రశాంత్ కదం,ఎస్సారెస్పీ ఏఈఈ రవి కొత్త,జూనియర్ ఇంజనీర్ బాబ్లీ ప్రాజెక్టు సచిన్ దేవ్ కంబ్లే, అధికారులు విన్యాస్,సుశంత్, రిక్కి పాల్గొన్నారు.

# భక్తిభావం.. కఠిన ఉపవాసం

- నెలరోజుల పాటు దైవ స్మరణే..
- నెలవంక

**ఆమనగల్లు,విశాలభారతి :**





ముస్లింలు అత్యంత పవిత్రంగా కఠోర నియమాలతో నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టే రంజాన్ మాసం నేటి నుంచి షురూ కానుంది. ఉపవాస దీక్షకు ముస్లింలు సిద్ధమయ్యారు. శనివారం రాత్రి నుంచే మసీదులలో ఖురాన్ పఠనం, తరావి సమాజ్ ప్రారంభమయ్యాయి.. ఇందుకు పట్టణ కేంద్రంలోని మసీదు లను అందంగా ముస్తాబు చేశారు. వేకువ జామున ఉపవాస దీక్ష (సహర్) ప్రారంభించి సాయంత్రం దీక్ష విడిచే సమయం (ఇఫ్తార్) కోసం పట్టణంలో ప్రత్యేక వంటకాలు అందించేందుకు హెూటళ్లు కూడా సిద్ధమయ్యాయి. ఇలా 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టి మళ్లీ సాయంత్రం విలీన గగనంలో నెలవంకను చూసిన మరుసటి రోజు రంజాన్ జరుపుకుంటారు.అతి పవిత్ర మాసంముస్లింల అతి పవిత్ర గ్రంథమైన దివ్య ఖురాన్ దివి నుంచి భువికి ఈ మాసంలోనే వచ్చిందని వారు విశ్వసిస్తారు. ఈ నెలలో ఉపవాస దీక్ష ద్వారా శరీరాన్ని సుక్షింపజేయడం ద్వారా ఆత్మప్రక్షాళన అవుతుందని వారి నమ్మకం తద్వారా కామ, క్రోధ, మోహ, మద, మత్స్యా లు అదుపులో ఉంటాయని నమ్మకం. ఉదయాన్నే అన్న పానీయాలు సేవించడాన్ని సహర్ అంటారు. సాయం త్రం ఉపవాస దీక్ష విరమించి భోజనాన్ని తీసుకోవడాన్నిఇఫ్తార్ అంటారు. 30 రోజులను మూడు భాగాలుగా..రంజాన్ మాసంలో 30 రోజులను మూడు భాగాలుగా విభజిస్తారు. మొదటి పది రోజులు రహమత్ రోజాలు(కరుణ కురిపించే దినాలు), రెండో పది రోజులు మగ్ ఫిరత్క రోజాలు (పాపాల నుంచి క్షమాపణ పొందే దినాలు), చివరి పది రోజులు జహున్నుమేసే ఛుట్కాలే రోజాలు (సరకదండన నుంచి విముక్తి కోరే దినాలు)గా పాటిస్తారు.ప్రతిరోజు రాత్రి 8.30 నుంచి 10 గంటల వరకు ఈ మాసంలో ప్రత్యేకం గా తరావీ నమాజ్ చేస్తారు. దివ్య ఖురాన్ను రోజుకు 20 రకాతుల చొప్పున తరావీనమాల్లో 27 రోజుల పాటు హాఫిజ్ పాటిస్తారు. రంజాన్లో రాత్రి పూట ఇషా నమాజ్ అనంతరం తరావీ సమాజ్ జరుగుతుంది. ఇలా 25 రోజుల తరావీ సమాజ్ జరిపిన తర్వాత 26వ రోజు సబ్ ఏ ఖదర్ రాత్రి నుంచి ఈదు ఉల్ఫితర్ వరకుఉపవాస దీక్షను ఆచరిస్తారు.లోకంలో ఆచరించే కఠోర దీక్షలు మనల్ని పరలోకంలో కాపాడుతాయని ముస్లింల ప్రగాఢ,విశ్వాసం. రంజాన్ మాసంలో ఉపవాసాలు, ధాన ధర్మాలతో గడిపిన వారి ప్రార్ధనలను అల్లాహ్ అలకిస్తాడని, వారి పాపాలు పరిహారమై అగ్ని సంస్కారం పొందిన బంగారం మాదిరి వారి మోము దివ్యకాంతిలో వెలుగుతుందని వారు విశ్వసిస్తారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ.

- మోంటిస్సోరి పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం.

**సూర్యాపేట, విశాలభారతి:**

స్వపరిపాలన దినోత్సవంను జిల్లా కేంద్రంలోని మోంటిస్సోరి ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రణబోతు రవీందర్ రెడ్డి, సుజిత మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహించడం వలన విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయుటకు దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులకు కూడా సమాజంలో ఎలా వ్యవహరించాలో తెలిసి వస్తుందని, నిజ జీవితంలో ఇలాంటి స్థాయిలకు కూడా ఎదగాలని ఒక ఆలోచన, దృక్పథం, పట్టుదల, విద్యార్థుల మనసులో నాటుకు పోతుందని తెలిపారు. ఈ ఒక్కరోజు పాత్రలో విద్యార్థులు మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా, కలెక్టర్, డీఈవో, ఎంఈఓ, ప్రిన్సిపల్, వివిధ వేషధారణలో పాఠశాలకు పెద్ద ఎత్తున కాన్వాయ్ లో రావడంతో పాఠశాల పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి. ఈ స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు రాష్ట్రపతిగా చందన, ప్రధానమంత్రిగా సిద్ధు, ముఖ్యమంత్రిగా రిషిక్, ఉప ముఖ్యమంత్రిగా కార్తీక్ రెడ్డి, విద్యాశాఖ మంత్రిగా ఆర్ శ్రీజ, హోం మంత్రిగా షణ్ముఖ, కలెక్టర్ గా జోత్స్న, జాయింట్ కలెక్టర్ గా పూజిత, డీఈవోగా డి శ్రీజ, ఎంఈఓ గా హర్షిత, ప్రిన్సిపల్ గా మని నారాయణ్, వీరితో పాటు ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులుగా మరియు నాన్ టీచింగ్ సిబ్బందిగా వ్యవహరించారు. విద్యార్థులందరూ ఈ ఒక్కరోజు వివిధ హోదాల్లో మా పాఠశాలలోనే గడిపినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం సుధాకర్ రెడ్డి, సాగర్, వెంకటేశ్వర్లు, భాస్కర్, దేవేందర్, వెంకటేశ్వర్లు, వెంకన్న , చంద్రకళ, రాజశ్రీ, ఉషా, స్రవంతి, జానకి, సునిత, ఇందిరా,సుమ, కల్యాణి,ప్రమీల,సుమలత, నిర్మల, సైదమ్మ, భిక్షపతి,సౌందర్య, సోని, ప్రియాంక, పద్మ, ఝాన్సీ,సుమలత తదితరులు పాల్గొన్నారు.

## భీమ్‌గల్ లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్


**బాల్కొండ,విశాలభారతి:**



భీమ్‌గల్ పట్టణంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని భీమ్‌గల్ మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వార్డులలో మురికి కాలువలు శుభ్రం చేసి,ముళ్ల పొదలను తొలగించి,బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగిందన్నారు. దోమల నివారణకు స్ప్రే చేయడం వంటి కార్యక్రమాలు స్పెషల్ డ్రైవ్ లో చేపట్టడం జరుగుతుందని అన్నారు.అనంతరం ఒకటో వార్డులో జరుగుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనులను కమిషనర్ పరిశీలించి పలు సూచనలు చేశారు.

## పిల్లలమర్రిలో భక్తి శ్రద్ధలతో అగ్ని గుండాలు

**సూర్యాపేట,విశాలభారతి:**



సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలో మహాశివ రాత్రి వేడుకల్లో భాగంగా శనివారం తెల్లవారు జామున అగ్ని గుండాల కార్యక్రమాన్ని ఎరకేశ్వర స్వామి దేవాలయం ఎదుట భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహాదేవ నామేశ్వర స్వామి దేవాలయం నుంచి స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధుల గుండా పల్లకిలో ఊరేగింపుగా తీసుకొచ్చారు. సాంప్రదాయ బద్ధంగా ప్రభను కట్టి ఓం నమ: శివాయ నామస్మరణ చేస్తూ అగ్ని గుండాలలో నడిచారు. వారిని అనుసరిస్తూ భక్తులు సైతం అగ్ని గుండాల్లో నడుస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి చైర్మెన్ గవ్వ వెంకటకృష్ణరెడ్డి, డైరెక్టర్లు చిత్తలూరి సతీష్, చెరుకుపల్లి బుచ్చి రాములు, వల్లాల జానీ యాదవ్, నక్కల సైదులు, బట్టు నాగరాజు యాదవ్, చెరుకుపల్లి కృష్ణయ్య, మొగిలి ఎల్లయ్య, ఎర్రంశెట్టి వెంకటేష్, ఓబల్లోజు చంద్రశేఖర్, రాయల భారతమ్మ, చింత సునంద, షేక్ జానీ మియా గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరులకు ఘన నివాళి

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరులకే వర్గీకరణ ఘనతను అంకితం చేస్తున్నామని ఎంఆర్పిఎస్ నాయకులు తెలిపారు. ప్రతి సంవత్సరం మార్చి 1 న మాదిగ అమరవీరుల దినోత్సవంగా పరిగణిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన మాదిగ అమరవీరుల సంస్మరణ సభలను జరపాలని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కడారి ప్రభాస్, ముల్కనూర్ మాజీ సర్పంచ్ మాదుగుల కొమురయ్య, మాదుగుల అశోక్, కొడముంజ మహేందర్, నాయకులు ఐలపాక స్వామి, ఎమ్మార్పీఎస్ మహిళ మండల అధ్యక్షురాలు వేల్పుల పాపక్క, ఏల్తూరి ప్రేమ్ కుమార్, తూముల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా జాబ్ మేళాను సద్వినియోగించుకోవాలి



- టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
- నేడు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా జాబ్ మేళా
- అర్హత, ఆసక్తి ఉన్న మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

**ఆమనగల్లు,విశాలభారతి:**

ఆమనగల్లు పట్టణంలో మార్చి 2వ తేదీన ఐక్యత ఫౌండేషన్ నిర్వహించనున్న మహిళా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ చైర్మెన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ఉన్న మహిళలు వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలనే లక్ష్యంతోఐ కృత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని మండల కేంద్రాలతో పాటు మేజర్ గ్రామ పంచాయతీల్లో మహిళా జాబ్ మేళాలు ఏర్పాటు చేసి తుక్కుగూడ ప్రాంతంలోని ఎలక్ట్రానిక్ కంపెనీలలో సకల సౌకర్యాలతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగా ఆదివారం మార్చి 2వ తేదీన ఆమనగల్లు ఐక్యత పట్టణంలోని కాటన్ మిల్ ఎదురుగా ఉన్న ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన చెప్పుకొచ్చారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన జాబ్ మేళా ద్వారా 100 మందికి పైగా మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్టు ఆయన గుర్తు చేశారు. 18 ఏండ్ల నుంచి 33 ఏండ్ల వయస్సు కలిగి ఉండి, పదో తరగతి పాస్, ఫేయిలైన వారితో పాటు ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, పాలిటెక్నిక్ పాస్, ఫేయిలైనా మహిళలు జాబ్ మేళాలో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు.ఆమనగల్లు మున్సిపాలిటీతో పాటు పరిసర గ్రామాలకు చెందిన,అర్హత, ఆసక్తి ఉన్న మహిళలు ఆదివారం ఉదయం 10 గంటలకు ఐక్యత ఫౌండేషన్ కార్యాలయానికి తరలిరావాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ముదిరాజులకు బీజేపిలో పెద్దపీఠ

**విశాల భారతి, చిగురుమామిడి :**

చిగురుమామిడి మండల కేంద్రంలో బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో పొన్నం శ్రీనివాస్ ముదిరాజు మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎలక్షన్లో స్థానిక కాంగ్రెస్ నాయకుడికి సంబంధించిన నంబర్ ప్లేట్ లేని కారులో కాంగ్రెస్ నాయకులు డబ్బులు పంచుతుండగా బీజేపీ కార్యకర్తలు నాయకులు గుర్తించి పోలీసులకు పట్టించే క్రమంలో అక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులు పారిపోయారు. కారు డిక్కీ ఓపెన్ చేయగా, కాంగ్రెస్ సంబంధించిన కరపత్రాలు 34 వేరు వేరు నంబర్ ప్లేట్లను గుర్తించి మీడియా మిత్రులకు చూపించే క్రమంలో ముదిరాజ్ కండువాలు కింద పడింది.దానికి భారతీయ జనతా పార్టీ చిగురుమామిడి మండల పక్షాన విచారణ వ్యక్తం చేస్తూ చింతిస్తున్నామనితెలిపారు. చిగురుమామిడి మండలంలో ఉన్నటువంటి ముదిరాజు సంఘం పెద్దలు పెద్ద మనసుతో అర్థం చేసుకుంటారని విజ్ఞప్తి చేశారు.

గీకురు రవీందర్ వ్యక్తిగత సమస్యను కూడా ముదిరాజు కులంకు ఆపాదిస్తూ వారిని రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుతున్నటువంటి ఆ కులద్రోహి మాటలు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. మత్స్యశాఖ చేపల పంపక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వానికి 250 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్, చెరుకు రాజయ్య ముదిరాజ్, మల్లం సతీష్ ముదిరాజ్, గుళ్ళ సాయికృష్ణ ముదిరాజ్, పెసరి హరీష్ ముదిరాజ్, గందె చిరంజీవి ముదిరాజ్ ,బొల్లి సాయి ముదిరాజ్, గర్దాసు సతీష్, బుధార్థి మహేందర్, సందేవేని బాలయ్య, దొంత కరుణాకర్, ముదిగిరి రాజు, సిద్దెంకి అనిల్, కోయాడ నాగార్జున, పైడిపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




## సామాజిక సేవలో డాక్టరేట్ అందుకున్న ముస్తఫాపూర్ వాసి

- ఢిల్లీ కేంబ్రిడ్జ్ డిజిటల్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్న ఏనుగు మల్లారెడ్డి
- 1997 లోనే వీర తెలంగాణ శంఖారావానికి నాంది

**విశాలభారతి,భీమదేవరపల్లి:**

మండలంలోని ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఏనుగు మల్లారెడ్డికి ఢిల్లీ కేంబ్రిడ్జి డిజిటల్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. సామాజిక సేవ విభాగంలో యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. శనివారం ఢిల్లీలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో మల్లారెడ్డి గౌరవ డాక్టరేట్ స్వీకరించారు. మల్లారెడ్డి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. వీర తెలంగాణ ప్రజా వేదిక కన్వీనర్, తెలంగాణ విద్యావంతుల వేదిక ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించారు. 1997 లో వీర తెలంగాణ ప్రజా వేదిక ద్వారా హుస్నాబాద్ లో శంఖారావం పూరించారు. 2001 నుండి తెలంగాణ వచ్చేవరకు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. అంతేకాకుండా జగిత్యాల జిల్లా నమలికొండ ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తూ, మౌలిక వసతుల కోసం సొంతంగా ఆరు లక్షల రూపాయలు కేటాయించి పాఠశాల అభివృద్ధికి కృషి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని 1 నుండి 5 తరగతులకు 2012 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే మల్లారెడ్డి ప్రారంభించినారు. మల్లారెడ్డి డాక్టరేట్ పట్టా సాధించినందుకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం, 02.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# ఎమ్మార్పీఎస్ అమరవీరులకు ఘన నివాళి

**వాజేడు, విశాలభారతి:**

మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ వాజేడు మండల అధ్యక్షులు చెన్నం స్వామి ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ముఖ్యఅతిథిగా వావిలాల స్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు హాజరై మాట్లాడుతూ అమరులైన అమరవీరుల త్యాగాలను వృధా కానివ్వమని ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాష్ట్ర మరో పోరాటానికి అమరుల సాక్షిగా సిద్ధపడాల్సిందిగా కోరారు మీ ఆశయ సాధనలో సాధించి తీరుతామని ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చెన్నం ఎల్లయ్య మాదిగ బలుసుపాటి రాజు అరిక్కిళ్ల వేణుమాదిగ,కర్నె ఓంకార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

**అడ్డగూడూర్, విశాలభారతి:**



మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన యాదగిరి లింగయ్య శనివారం మృతి చెందగా బండి నరసింహస్వామి (ఎల్ఐసి) ,లింగయ్య భౌతికయాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు రూ.5 వేల రూపాయలు ఆర్థికసాయం చేశారు. ఆయనతోపాటు గ్రామ పెద్దలు వల్లంభట్ల రవీందర్ రావు, కొలుగూరి రాములు, పనుమటి బిక్షం, కత్తుల వీరబిక్షం, విబికే యాదగిరి లక్ష్మీకాంత, కుటుంబ సభ్యులు ఉన్నారు.



# ప్రధాని మోదీ ఫ్లెక్సీకి పాలాభిషేకం

**తొర్రూరు, విశాలభారతి:**

వరంగల్ లో విమానశ్రయ ఏర్పాటుకు కేంద్రప్రభుత్వం నిధులు మంజూరి చేయడంతో బిజెపి తొర్రూరు అర్బన్ మండల శాఖ ఆధ్వర్యంలో తొర్రూరు బస్టాండ్ సెంటర్ లో ప్రధాని నరేంద్రమోదీ ఫ్లెక్సీకి కృతజ్ఞతగా పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి తొర్రూరు అర్బన్ మండల అధ్యక్షుడు పైండ్ల రాజేష్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి ప్రధాత ప్రధాని నరేంద్ర మోదీ గారు 450 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం హర్షదాయకం అని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా లో ప్రత్యేక్షంగా పరోక్షంగా సుమారు ఐదువేల మందికి ఉపాధి అవకాశలు మెరుగుపడతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్ అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్ బిజెపి జిల్లా నాయకులు పల్లె కుమార్, రూరల్ మండల అధ్యక్షుడు గట్టు రాంబాబు,రచ్చ కుమార్ అలిసేరి రవిబాబు, శీలం శ్రీనాథ్,జలగం రవి,విజయ్ కుమార్,రాజ్ కుమార్,భరత్ సంతోష్,శివ,గంధం రాజు నడిగడ్డ సందీప్,నూకల నవీన్,సందెల శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# వరంగల్ ఎయిర్ పోర్ట్ కలను నెరవేర్చిన మోడీ సర్కార్

- మామునూరు ఎయిర్ పోర్ట్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్
- ప్రధాని చిత్ర పటానికి పాలాభిషేకం

**విశాలభారతి భీమదేవరపల్లి / ఎల్కతుర్తి :**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో, భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద బిజెపి నాయకులు ప్రధాని మోడీకి పాలాభిషేకం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణలోని వరంగల్ మామునూర్ విమానాశ్రయానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 33 సంవత్సరాల కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమము లో బిజెపి ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, శ్రీరామోజు శ్రీనివాస్ నాయకులు దొంగల కొమురయ్య, మాజీ అధ్యక్షులు పైడిపల్లి పృధ్వీరాజ్, దొంగల వేణు, కంకల సదానందం, దొంగల రాణా ప్రతాప్, వేముల ప్రసాద్, చొప్పరి నవీన్, బొల్లంపల్లి శ్యాం, అలుగు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**ఎల్కతుర్తిలో...**

కంచర్ల శంకరయ్య, ముస్కే వెంకటేశ్ యాదవ్, చిదురాల వెంకటేష్, పెరుగు మధు, వంగ రమేష్, కోడం రమేష్, విద్యాసాగర్, సుకినే సుధాకర్, సింగనబోయిన రాజు, అంబీరు శ్రీనివాస్, కొమ్మిడి లచ్చిరెడ్డి, పాండ్రాల రాజయ్య. ఎడ్ల రగొత్తంరెడ్డి, అల్లి కుమార్, ఎర్రగోళ్ల రాజు, బొక్కలపాటీ కుమారస్వామి, చిర్లవంచ అనిల్, శుభవర్ధన్, ఉడుత సూర్యనారాయణ,సల్పాల కిరణ్, దాసరి తేజ, మంతుర్తి తిరుపతి యాదవ్, మాజీ సర్పంచులు కొమ్మిడి నిరంజన్ రెడ్డి, అంబాల ప్రతాప్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది..




# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

**పాలకీడు, విశాలభారతి:**

విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి, తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. శనివారం పాలకవీడు జెడ్పి పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవము నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు మానస ఆధ్వర్యంలో 31 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా, జిల్లా అధికారులుగా పాత్రలను నిర్వహించారు. కలెక్టర్ గా రమ్యశ్రీ, డీఈవోగా స్వాతి, ఎంఈఓ గా మనిషా వ్యవహరించారు. చక్కని ప్రతిభ కనబరచిన ఉపాధ్యాయులైన విద్యార్థులకు ప్రోత్సాహంగా బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో పాలకీడు ఎంఈఓ ఇంజమూరి కాటయ్య,ఉపాధ్యాయులు స్వప్న ,శ్రీనివాస్ రెడ్డి, సైదులు, నాగేశ్వరరావు, సుభాషిని, రెహమా, నరేష్, కవిత, నాగరాజు, నర్సోజి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**నేరేడుచర్ల, విశాలభారతి:**

లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జెడ్ పి హెచ్ ఎస్ దిర్శించర్ల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థులకు, పాస్ట్ పిడిజి కీర్తిశేషులు ముడుంబై రామానుజాచార్యులు, సతీమణి మంగతాయారు సహకారంతో,పదవ తరగతి చదువుతున్న 16 మంది విద్యార్థులకు సుమారు మూడువేల రూపాయలతో పరీక్ష లకు సంబంధించిన సామాగ్రిని క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి,ప్రధానోపాధ్యాయులు పి సత్యనారాయణ రెడ్డి, నేరేడుచర్ల జిహెచ్ఎం బట్టు మధు,క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు అయిన పి సత్యనారాయణ రెడ్డి, బి మధు,జిలకర రామస్వామి మాట్లాడుతూ కీర్తిశేషులు ముడుంబై రామానుజాచార్యులు ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సహాయం చేసి,పేద పిల్లల ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించిన మంచి హృదయం గల అధ్యాపకుడు రామానుజాచార్యులు. ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ సభ్యులు, ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ రెడ్డి, క్లబ్ సభ్యులు రిటైర్డ్ జిహెచ్ఎం చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి,చిత్రం విశ్వనాథ్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కర్రీ సూర్యనారాయణ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చౌటుప్పల్, విశాలభారతి:**

మండలంలోని దండు మల్కాపుర్ గ్రామ జిల్లా పరిషత్ పాఠశాల లో 31 ఏళ్ల తీపి జ్ఞాపకాలను శ్రీ ఆంధోళ్ మైసమ్మ దేవాలయం వద్ద పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 199293 విద్యా సంవత్సరం నాటి పూర్వపు విద్యార్థులు 31 ఏళ్ల తర్వాత వారు కలుసుకుని ఆనందంగా గడిపారు. వాట్సప్ వేదికగా గత నెల రోజుల నుంచి మిత్రులందరూ ఒకరినొకరు పరిచయం చేసుకుని ఈ కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడీపారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని మధుర జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ సందడి చేశారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గతానికీ ఇప్పటికీ పాటశాల ఎంతో అభివృద్ధి జరిగిందని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సునీత, హైమవతి, కళమ్మ, సుజాతా,మాధవి,ప్రభావతి,అరుణ,బాగ్యమ్మ,నర్సిరెడ్డి,రవిందర్ రెడ్డి, నాగేష్, యాదయ్య పాల్గొన్నారు



కార్పొరేటర్ శ్రీకాంత్ కలిసిన అసోసియేషన్ సభ్యులు

# మియాపూర్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా

- కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

**శేరిలింగంపల్లి,విశాల భారతి:**

మియాపూర్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర పాంచజన్య అపార్ట్ మెంట్ అసోసియేషన్ సభ్యులు కాలనీలో నూతనంగా చేపట్టాల్సిన పనులపై శనివారం కాలనీ వాసులు కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మియాపూర్ డివిజన్ పరిధిలోని నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీరోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలన్నారు, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, అధికారులకు సూచనలు చేశారు.మెరుగైన రవాణా సౌకర్యం కోసం కృషి చేస్తానని, ప్రజలకు స్వచ్ఛమైన చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామన్నారు.పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పీఏసీ చైర్మెన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్ అభివృద్ధికి చర్యలు చేపట్టారని తెలిపారు. డివిజన్ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# బిల్లులు తక్షణమే విడుదల చెయ్యాలి

**గరిడేపల్లి, విశాలభారతి:**

అంగన్వాడీ టీచర్ల ప్రదానంగా ఎదురుకుంటున్న పెండింగ్ లో ఉన్న గ్యాస్ బిల్లులను తక్షణమే విడుదల చెయ్యాలి అని సమస్య సీఐటీయూ జిల్లా నాయకులు యస్ కే యాకుబ్ ప్రభుతాన్ని డిమాండ్ చేసారు శనివారం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన అంగన్వాడీ టీచర్ల సమావేశం లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లడుతూ గత పది సంవత్సరాలుగా గ్యాస్ బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని వాళ్ళు జీతాల్లలో డబ్బులు ఖర్చు పెడుతూ కాలం ఏళ్ళ వెళ్ళదిస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం కనీస వేతనం 18000 ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన కనీస వేతనం అమలు చేయకపోవడం బాధాకరమని అది కాకా ఇంటి అద్దెలు కూడా చాలా పెండింగ్లో ఉన్నాయని ఈవెంట్స్ బిల్లులు కూడా పెండింగ్లో ఉన్నాయని టీచర్లు ఆయాలకి రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్ కి మూడు లక్షలు హాయా కి రెండు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఎప్పుడో గతంలో సెల్ఫోన్లతోటే డేటా మొత్తం ఆపరేటింగ్ చేస్తున్నారని టీచర్లకి వెంటనే ల్యాప్ టాప్ ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని టీచర్లను ఆయాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# హమాలీలకు గుర్తింపు లైసెన్సులు

- అందజేసిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,పాలకవర్గం అధికారులు
- నిరంతరం శ్రమించే హమాలీలను కుటుంబ సభ్యులుగా పరిగణిస్తాం
- వారికి రావాల్సిన ప్రయోజనాలను అందజేస్తాం
- మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి.

**ఎల్బీనగర్ విశాలభారతి :**

గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్లో పనిచేసే దాదాపు 75 మంది హమాలీ సోదరులకు శనివారం మధ్యాహ్నం మార్కెట్ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులతో కలిసి వారికి గుర్తింపు లైసెన్సులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా మార్కెట్లో పని చేసే హమాలీలకు గుర్తింపు లైసెన్స్ లేవని మా పాలకవర్గం ఏర్పాటు తర్వాత అటు బాటసింగారం పండ్ల మార్కెట్లో ఇటు ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్లో నిరంతరం శ్రమించే హమాలీ సోదరులకు గుర్తింపు లైసెన్సులు ఇవ్వడం జరిగిందన్నారు. లైసెన్సులతోపాటు వారికి ప్రమాద బీమా...రెండు జతల దుస్తులు కూడా అందజేస్తామన్నారు.హమాలీ సోదరులు రైతులతో వ్యాపారులతో వినియోగదారులతో క్రమశిక్షణతో మెలగాలని సత్ప్రవర్తన తో ఉండాలని వారికి రావాల్సిన ప్రయోజనాలను మార్కెట్ పరంగా అందజేస్తామని తెలియజేయడం జరిగింది. హమాలీ సోదరులను కుటుంబ సభ్యులుగా భావిస్తామని వారికి ఏ సమస్య వచ్చినా దగ్గరుండి పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి, ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్ శ్రీనివాస్, వహీద్ తోపాటు పాలకవర్గ సభ్యులు బండి మధుసూదన్ రావు,పన్యాల జైపాల్ రెడ్డి,నవరాజ్, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మెగావత్ గణేష్ నాయక్,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, మేకం లక్ష్మి, దోమలపల్లి అంజయ్య, నరసింహ.,ఇబ్రహీం, సిఐటియు నాయకులు వీరయ్య.. చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
02.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





## సీడ్ ఆర్గనైజేషన్ సంస్థ సెల్ఫ్ డెవలప్మెంట్ పథకం మహిళలకు సర్టిఫికెట్స్ పంపిణీ

**ఎల్బీనగర్ ,విశాలభారతి:**

మనసురాబాద్ డివిజన్ వీరన్న గుట్ట కాలనీ మాజీ అధ్యక్షుడు, బి ఆర్ స్ మాన్సూరాబాద్ సీనియర్ నాయకులు కేకేల్ గౌడ్ సహకారం తో సీడ్ ఆర్గనైజేషన్ సంస్థ సెల్ఫ్ డెవలప్మెంట్ పథకం క్రింద మన కాలనీలోని మహిళలకు ఛిరుధాన్యాలతో పలు రకాల స్వీట్స్ మరియు వివిధ ఆహార వంటకాలు తయారు చేసే విధానం లో గత 15 రోజులుగా ట్రైనింగ్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరసింహ , ప్రధాన కార్యదర్శి కోటయ్య ,కోశాధికారి రవి, నాగేంద్ర చారి , బాలరాజు గౌడ్, శేఖర్, కదారి వెంకటేష్, కావాలి శ్రీను, పులుసు రవి సీడ్ ప్రతినిధులు బ్రహ్మచారి, రాజ్య లక్ష్మి, భవాని, రవి కాలనీవాసులు పాల్గొనటం జరిగింది.



## భూకంపాలను తట్టుకునే నిర్మాణాలను రూపొందించాలి

- గీతం ఆతిథ్య ఉపన్యాసంలో సూచించిన డాక్టర్ దఫేదార్

**పటాన్ చెరు,విశాలభారతి**

భూకంప నిరోధకంగా కాకుండా, భూకంపాలను తట్టుకోగలిగేలా, లేదా భూకంప నిరోధకతను కలిగి ఉండేలా ఆర్ సీసీ నిర్మాణాలను రూపొందించాలని షోలాపూర్ లోని ఎన్.కే. ఆర్చిడ్ ఇంజనీరింగ్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ జే.బీ.దఫేదార్ సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'భూకంపాల సమయంలో నిర్మాణాల పనితీరు, ప్రవర్తన' అనే అంశంపై శనివారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. భూకంప శాస్త్రం యొక్క ప్రాథమిక అంశాలు, భూకంప నిరోధక నిర్మాణాల రూపకల్పన, జడత్వ శక్తుల అభివృద్ధిపై తన ఉపన్యాసంలో డాక్టర్ దఫేదార్ లోతైన అవగాహన కల్పించారు. భూకంప నిరోధక రూపకల్పన సాధారణ సూత్రాలను విశదీకరిస్తూ, భూకంప శక్తుల కింద రాతి, రీఇన్ ఫోర్స్డ్ కాంక్రీట్ (ఆర్ సీసీ) నిర్మాణాల ప్రవర్తను వివరించారు. భూకంప నష్టాన్ని తగ్గించడంలో నిర్మాణాత్మక డక్టిలిటీ యొక్క కీలక పాత్రను నొక్కి చెబుతూ, 'తీవ్రమైన భూకంపం సంభవించినప్పుడు, ప్రజలు సురక్షితంగా ఖాళీ చేసే అవకాశం ఉందని నిర్ధారించుకోవడం మా ప్రాథమిక లక్ష్యం. దీనిని డక్టైల్ డిజైన్ ద్వారా సాధించవచ్చు. ఇది వైఫల్యానికి ముందు వైకల్యాన్ని తట్టుకునే నిర్మాణం సామర్థ్యాన్ని పెంచుతుంది' అని డాక్టర్ దఫేదార్ స్పష్టీకరించారు. ప్రతి మూలకం ఆన్సైట్లో తయారు చేస్తారన్నారు కాబట్టి, నిర్మాణాత్మక సమగ్రతను నిర్ధారించడంలో సైట్ ఇంజనీర్లు కీలక పాత్ర పోషిస్తారంటూ, ఖచ్చితమైన నిర్మాణ పద్ధతుల ప్రాముఖ్యతను ఆయన మరింత నొక్కి చెప్పారు. భూకంప తీవ్రత గురించి చర్చిస్తూ, మానవులు, జంతువులు ప్రకంపనల అవగాహన, నిర్మాణాత్మక ప్రతిస్పందన, నష్టం పరిధి, పర్యావరణ మార్పులు అన్నీ ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి తీవ్రతలో వైవిధ్యాలకు దోహదం చేస్తాయని డాక్టర్ దఫేదార్ వివరించారు. మోడిఫైడ్ మెర్కల్లి ఇంటెన్సిటీ స్కేల్ ఆధారంగా భూకంపాలను వర్గీకరిస్తూ, వాటిని స్వల్ప, మధ్యతరహా, తీవ్ర భూకంపాలుగా ఆయన విశదీకరించారు. డక్టిలిటీని పెంచడానికి అండర్రీఇన్ఫోర్స్డ్ విభాగాలు, షీర్ వైఫల్యాన్ని నివారించడానికి, భ్రమణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి దగ్గరగా ఉన్న స్టిరప్ లు, ఉక్కు బలాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడానికి సరైన రీఇన్ ఫోర్స్ మెంట్ యాంకరేజ్ వంటి ముఖ్యమైన సూత్రాలను డాక్టర్ దఫేదార్ నొక్కి చెప్పారు. భూకంప నిరోధకతకు నిర్మాణ సమగ్రత, డక్టిలిటీ కీలకమని ఆయన పునరుద్ఘాటిస్తూ తన ఉపన్యాసాన్ని ముగించారు. ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమాన్ని సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ చేపూరి అఖిలేష్ ప్రారంభించగా, కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ అరిజిత్ సాహా వందన సమర్పణతో ముగిసింది.

## ఫార్మా భూ బాధితులకోసం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాక

- ఫార్మసిటీ రైతుల సమస్యలను తెలుసుకునేందుకు పర్యటన
- ఈ నెల 4 న ఫార్మసిటీ రైతుల సమస్యల పరిష్కారం కోసం మేడిపల్లి కి రానున్న జాన్ వెస్లీ
- ఫార్మా రైతులు పాల్గొనాలని సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ పిలుపు



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

యాచారం మండల పరిధిలోని ఫార్మసిటీ బాధిత రైతుల సమస్యలను తెలుసుకునేందుకు ఈ నెల 4న మేడిపల్లి నక్కర్తలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పర్యటించనున్నారని ఆ పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాన్ వెస్లీ రాకను ఫార్మా రైతులు, పార్టీ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించకుండా వారిని నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. ఫార్మా గ్రామాలైన మేడిపల్లి, నానక్ నగర్, తాడిపర్తి, కుర్మిద్ధలకు చెందిన బాధిత రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. గత ప్రభుత్వంలో రైతుల తరపున సిపిఎం నాయకులు జైళ్ళకు వెళ్లిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. 4వ తేదీన జాన్ వెస్లీ పర్యటనను దృష్టిలో పెట్టుకొని అన్ని గ్రామాల సిపిఎం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఫార్మసిటీ బాధిత రైతులు పాల్గొని ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేసే విధంగా చూడాలని ఆయన పేర్కొన్నారు.

## పోలీస్ స్టేషన్ కు చేరిన ఇంటర్ ప్రశ్నాపత్రాలు

**నేరేడుచర్ల, విశాలభారతి:**



మార్చ్ నెల ఐదు నుండి జరుగునున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు శనివారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ కు చేరాయి. కట్టుదిట్టమైన భద్రతతో ప్రశ్న పత్రాలు చేరాయని,వాటిని స్వాధీనం చేసుకొని స్ట్రాంగ్ రూములలో భద్రపరుస్తామని సిఎస్ వెంకటరమణ తెలిపారు.ఈ కార్యక్రమంలో రూట్ ఆఫీసర్ డి వో శ్రీనివాస్ రెడ్డి, ల్యాబ్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, కానిస్టేబుల్ గుంజ వెంటేశ్వర్లు పాల్గొన్నారు.





## ఉత్తమ విద్యార్థులకు ఉగోరా అవార్డులు

- అత్యుత్తమ (అంద) విద్యార్థినికి ఉగోరా అవార్డు (నగదు పారితోషకం)
- మెరిట్ విద్యార్థిని కే. దివ్యకు అందజేసిన ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు విద్య వెంకట్
- మిర్యాలగూడలో బి కిరణ్ కు నగదు బహూకరణ

**కూకట్ పల్లి,విశాలభారతి:**

ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల గోపాలరావు (ఉగొరా) జన్మదినం సందర్భంగా ఇద్దరు మెరిట్ విద్యార్థులకు నగదు పారితోషకానంద చేశారు. ఇంటర్, డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో చదువుతూ అత్యుత్తమ మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు (ఉగోరా) నగదు అవార్డులు అందజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూకట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ చదువుతున్న బి.ఏ లో ఉత్తమ మార్కులు సాధించిన కే దివ్యకు ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు విద్య వెంకట్ కళాశాల ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినికి నగదు పారితోషికానందించిన ప్రజా ఆలోచన వేదిక ను అభినందించారు. విద్యార్థులను ఈ విధంగా ప్రోత్సహించినట్లయితే మరింతగా రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ ఇన్చార్జ్ డాక్టర్ నాగుల వేణు మాట్లాడుతూ కంటి చూపు సరిగా లేకపోయినా సాధారణ విద్యార్థుల కంటే అత్యధిక మార్పులు సాధించిన కే దివ్య మిగతా విద్యార్థులు అందరికీ ఆదర్శం అన్నారు. ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు విద్య వెంకట్ గారు మాట్లాడుతూ ప్రజా ఆలోచన వేదిక గత 48 సంవత్సరాలుగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకుంటూ వస్తుందని అందులో భాగంగానే ఉత్తమ మార్కులు సాధించిన పేద విద్యార్థులను ప్రోత్సహించడానికి ఉప్పల గోపాలరావు (ఉగోరా) పేరిట నగదును అందజేయడం జరుగుతుందని వివరించారు. భవిష్యత్తులో మా ప్రజా ఆలోచన వేదిక సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం కే దివ్య ను ప్రత్యేకించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ఆలోచన వేదిక సభ్యులు సముద్రాల కిరణ్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కరుణాకర్ అకాడమీ కోఆర్డినేటర్ సాయి కొండలు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ ఏ.వి శర్మ, అధ్యాపకులు జలీల్, ప్రవీణ్ రెడ్డి., పద్మా, మంజుల, ,గోపాల్, డాక్టర్ లక్ష్మణ్, ఉషారాణి, దశమ్మ విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మిర్యాలగూడలో...**

ఉప్పల గోపాలరావు స్వస్థలమైన మిర్యాలగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన బి. కిరణ్ కు 5000 నగదు పారితోషకం అందించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రేపాల శ్రీనివాస్, ప్రజా ఆలోచన వేదిక ప్రతినిధి పందిరి శేఖర్, అధ్యాపక బృందం మాధవి, జోత్న, జి సంధ్యారాణి, కే అరుణ, కే. సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కల్వరి టెంపుల్ హాస్పిటల్ సేవలు అభినందనీయం

- సింధం శ్రీకాంత్

**కూకట్ పల్లి,విశాలభారతి:**

రామ్ నరేష్ నగర్ లోని ఓల్డ్ ఏజ్ హోమ్ లో కల్వరి టెంపుల్ హాస్పిటల్స్ సౌజన్యంతో మెడికల్ క్యాంపును శనివారం ఏర్పాటు చేశారు.ఈ క్యాంపు లో జనరల్ ఫిజీషియన్ చిల్డ్రన్ స్పెషలిస్ట్, గైనకాలజిస్ట్, ఎముకలు కీళ్ల వైద్యులు (ఆర్తోపెడిక్) నిపుణులచే 200 మందికి పైగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదర్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది సింధం శ్రీకాంత్ హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ సేవా భావంతో వైద్య శిబిరాల ద్వారా పేదలకు ఉచిత పరీక్షలు చేసి మందులు అందివ్వడం హర్షణీయమని వారు చేస్తున్న సేవకి కల్వరి టెంపుల్ హాస్పిటల్ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ సతీష్ కుమార్ కు హాస్పటల్ ఎండి.డాక్టర్ రాజేష్ లకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.ఈ సందర్భంగా కల్వరి టెంపుల్ హాస్పటల్ ఎండి డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన స్వచ్ఛమైన వైద్యాన్ని తక్కువ ధరకే అందించాలని ఉద్దేశంతో డాక్టర్ సతీష్ కుమార్ కల్వరి టెంపుల్ ఆసుపత్రిని స్థాపించారని పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో మెడికల్ క్యాంపు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు చాట్ల రవి ,రాఘవేంద్ర రెడ్డి, షరీఫ్ బాయ్,షకీల్ పాషా,రాము,ఎండి కలీం, దారు వెంకటరావు, మహమ్మద్ హుస్సేన్, నక్క సురేష్, ఇబ్రహీం బాయ్, అంబేద్కర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సాదదానయ్య, సాదా రమేష్. ,కల్వరి టెంపుల్ హాస్పిటల్ అడ్మిన్ రాజా శ్రీధర్, రాజశేఖర్. తదితరులు పాల్గొన్నారు.



## అనూష రెడ్డి మైండ్స్ క్లినిక్ క్యాలండర్ 2025 ఆవిష్కరణ

**కూకట్ పల్లి,విశాలభారతి:**

కూకట్ పల్లి కెపిహెచ్బి సంకల్ప కళానిలయంలో 'అనూష రెడ్డి మైండ్స్ క్లినిక్' 2025 వార్షిక క్యాలండర్ ను తెలుగు యునివర్సిటీ ప్రొఫెసర్ చిగిచర్ల కృష్ణారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాసిక ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మానవ జీవన విధానంలో శారీరక ఆరోగ్యం ఎంత అవసరమో మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమన్నారు .ఈ రెండిటి సమతుల్యత పైనే పరిపూర్ణ ఆరోగ్యం ఆధారపడి ఉన్నదనే విషయాన్ని అందరు గమనిచాలనే సందేశాన్నిచ్చారు .ఈ కార్యక్రమంలో ARMC & CDC ఫౌండర్, కోఫౌండర్ మహేష్, అనూష రెడ్డి (క్లినికల్ సైకాలజిస్ట్),మరియు అనిత, రవిచందర్ (ఆడియాలజిస్ట్ &TASLPA విజిలెన్స్ కమిటీ మెంబర్), రమేష్(రీసెర్చ్ స్కాలర్సెంట్రల్ యునివర్సిటీ), ప్రత్యూష రెడ్డి,సంకల్ప నిలయం అధ్యాపక బృందం, పాల్గొన్నారు.

## అక్రమ సెల్లార్ల నిర్మాణం. పట్టించుకోని అధికారులు

- మున్సిపల్ ఆదాయానికి భారీ గండి
- ఇష్టారీతిలో సెల్లర్ల తవ్వకాలు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఒక ప్రబుద్ధుడు సెల్లార్ నిర్మాణం ప్రారంభించారు. నిర్మాణం మొదట్లో సెల్లార్ అనుమతి లేదు కదా 20 అడుగుల లోతు ఎందుకు తవ్వుతున్నారని చుట్టుపక్కల వారు ప్రశ్నిస్తే నేను నిర్మించేది సెల్లార్ కాదు పునాది మాత్రమే అంటూ బుకాయించాడు. ప్రస్తుతం సెల్లార్ నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేకుండా నాగార్జున సాగర్ హైవే పక్కన ఉన్న స్థలంలో నిర్మాణం చేపట్టారు. సెల్లార్ నిర్మాణం చేపడుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. ఇంత జరుగుతున్న అధికారులకు తెలియడం లేదా అంటూ ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు. పేద మధ్య తరగతి ప్రజలు అనుమతి లేకుండా పునాది తవ్వినా నానా హంగామా చేసే అధికారులకు పట్టణ నడిబొడ్డులో నిబంధనలకు తూట్లు పొడుస్తూ సెల్లార్ నిర్మాణం చేస్తున్నప్పటికీ ఎటువంటి బాధ్యత లేదు అన్నట్లు వ్యవహరిస్తున్న తీరును చూస్తున్న ప్రజలు అనేక అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. అనుమతులు లేకుండా ఎలా నిర్మిస్తున్నారు అని ఎవరైనా ప్రశ్నిస్తే వ్యంగ్య సమాధానాలు విసురుతూ,అధికారులు మొత్తం తనవాళ్లే అంటూ బహిరంగంగానే సవాల్ విసురుతున్నారు. ఇప్పటికైనా దీనిపై చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

**సెల్లార్ లకు ఎలాంటి పర్మిషన్లు లేవు ...... టౌన్ ప్లానింగ్ అధికారి , దినేష్**



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో చేపట్టే భవన నిర్మాణాలకు సెల్లార్లకు ఎలాంటి అనుమతులు లేవు. అనుమతులు లేకుండా నిర్మాణ చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అలాంటి వాటిని గుర్తించి నోటీసులు జారీ చేస్తాం. అక్రమ నిర్మాణాలనీ తెలితే కూల్చివేయడానికి కూడా వెనకాడం.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
02.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- టాస్క్ జాబ్ మేళాలో ఎంపీ చామల, ఎమ్మెల్యే మల్ రెడ్డి
- జాబ్ మేళాలో పాల్గొన్న 30 కంపెనీలు, ఉద్యోగాలకు 750 మంది యువతీ, యువకుల ఎంపిక
- నియామక పత్రాలు అందజేసిన ఎంపీ చామల, ఎమ్మెల్యే మల్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాల్లో స్థిరపడాలని భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిలు ఉద్యోగార్థులకు సూచించారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ఎంఆర్ఆర్ యువసేన సంయుక్తంగా బొంగులూరులోని ప్రమిద గార్డెన్ లో శనివారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో 30 కంపెనీల ప్రతినిధులు పాల్గొని సుమారు 3000 మంది ఉద్యోగార్థులకు ఇంటర్వ్యూలు చేశారు. వారిలో దాదాపు 750 మంది ఉద్యోగాలకు ఎంపిక కాగా అందులో కొంతమందికి నియామక పత్రాలను ఎంపీ, ఎమ్మెల్యేల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెగా జాబ్ మేళా యువతి, యువకులకు ఒక వరం లాంటిదని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి యువతకు ఉద్యోగాలు కల్పించే లక్ష్యంగా పనిచేస్తుందని చెప్పారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అనేక సంస్థల ఏర్పాటు జరుగుతుందని వాటిలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. అంది వచ్చిన అవకాశాలను యువత సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందాలని సూచించారు. మెగా జాబ్ మేళాలో పాల్గొన్న వివిధ కంపెనీల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ కరుణాకర్, పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పాశం లక్ష్మీపతి గౌడ్, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి , సాయి తేజ, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు సికిందర్ రెడ్డి, భారత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు,విశాలభారతి:**



ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేసుకున్న అనంతరం కోలుకుంటున్న నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుమల మదన్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో శనివారం పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. భగవంతుని కృపతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే జిఎంఆర్ వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్ ఉన్నారు.



విద్యార్థులతో మంత్రి పొన్నం ప్రభాకర్..



ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ లను సన్మానిస్తున్న స్కూల్ యాజమాన్యం

# వైభవంగా సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ 14వ వార్షికోత్సవ సంబురాలు

- శిల్పకళా వేదికలో అంగరంగ వేడుకలు
- విచ్చేసిన అతిరథ మహారథులు,ప్రముఖులు, నాయకులు,విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు.
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక నృత్య,కళా ప్రదర్శనలు.

**శేరిలింగంపల్లి - విశాల భారతి**



సాంస్కృతిక కళా ఖండాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ 14వ వార్షికోత్సవ వేడుకలకు మాదాపూర్ లోని శిల్పకళా ఆడిటోరియం వేదికగా మారింది.ఈ వేడుకలకు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు, పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, సెంట్రల్ సంగీత్ నాటక్ అకాడమీ అవార్డి చైర్ పర్సన్, ప్రొఫెసర్ అలేఖ్య పంజాల, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, స్థానిక నాయకులు, ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ మంగళరాపు లక్ష్మణ్ విచ్చేసిన ప్రముఖులకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి, శాలువాతో సన్మాంచి, మెమెంటోతో సత్కరించారు. అనంతరం సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ యొక్క విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక, నృత్య,కళా ప్రదర్శనలు విచ్చేసిన అహూతులను, ప్రముఖులను,నాయకులను, తల్లిదండ్రులను ఎంతో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా విచ్చేసిన ప్రముఖులు సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ యొక్క విద్యార్థిని, విద్యార్థులు ఈ 14 సంవత్సరాలలో సాధించిన విజయ ప్రస్థానాలను కొనియాడారు.అతి తక్కువ ఫీజులతో,అన్ని తరగతుల కుటుంబాల పిల్లలకు ఉన్నత విద్యను అందిస్తూ, దినదినాభివృద్ధి చెందుతూ, అందరి మన్ననలు పొందుతూ ,చుట్టూ ప్రక్కల మంచి స్కూల్స్ గా పేరు గాంచిన సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ నేడు 14వ వార్షికోత్సవ సంబురాలు జరుపుకోవడం విశేషమన్నారు.విద్యార్థులను ఎటువంటి ఒత్తిడికి గురి చెయ్యకుండా, వారికీ అర్థం అయ్యేట్టుగా విద్య భోధన చెయ్యటంలో సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ నూతన ఒరవడిని సృష్టించిందని అన్నారు.నేటి రోజులలో అతి తక్కువ ఫీజులతో,ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిచటం అంటే కత్తి మీద సామేనన్నారు. కానీ సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ మంగళరపు లక్ష్మణ్ విద్యా విధానంలోను, స్కూల్ ఫీజుల విషయంలోను, చరిత్ర సృష్టించిరని అన్నారు. ముఖ్యంగా అన్ని తరగతి కుటుంబాలకు అందుబాటులో విద్యను అందించాలని, ఎవరికి సాధ్యం కానీ అతి తక్కువ ఫీజులతో, ఉన్నత విద్యను అభ్యసించిన సిబ్బందితో ఈ సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ నడపటం చైర్మన్ మంగళరాపు లక్ష్మణ్ దృఢ సంకల్పాన్ని తెలియజేస్తుందని అన్నారు. సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని అత్యున్నత శిఖరాలు చేరుకోవాలని విచ్చేసిన పెద్దలు ఆకాంక్షించారు. సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ 14వ వార్షికోత్సవ వేడుకల్లో సీనియర్ నాయకులు పేరుక రమేష్ పటేల్,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, రాజు యాదవ్, శ్రీనివాస్ చౌదరి, మంగళరాపు తిరుపతి, బుడుగు తిరుపతి రెడ్డి, చింతల రాజు యాదవ్, పలువురు ప్రముఖులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి మధుసూదన్ రెడ్డి
- యాచారంలో రైతు సంఘం మండల కమిటీ సమావేశం
- అసైన్డ్ రైతులకు రైతు భరోసాను వర్తింపజేయాలి
- ధరణిలో పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి
- పెద్ద ఎత్తున రైతుల సమస్యలపై పోరాటం తప్పదు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం యాచారం మండల కేంద్రంలో రైతు సంఘం అధ్యక్షుడు బలగం శ్రీశైలం అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అసైన్డ్ భూమి ఉన్న రైతుల సమస్యలను పరిష్కరించి వారికి రైతు భరోసా, పట్టా పాస్ పుస్తకాలను ప్రభుత్వం జారీ చేయాలని కోరారు. ధరణి పేరుతో పెండింగ్ లో ఉన్న సమస్యలను కూడా ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. ఫార్మసిటీ పేరుతో జరిగిన భూకుంభకోణాన్ని రాష్ట్ర ప్రభుత్వం బయటపెట్టి, ఎవరైతే అవినీతికి పాల్పడిన వారిని, వారికి సహకరించిన అధికారులను చట్టపరంగా శిక్షించి డబ్బులను రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భూభారతి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మరింత ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. త్వరలోనే రైతుల సమస్యలను పరిష్కారానికి రైతు సంఘం పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగుతుందని ఆయన పేర్కొన్నారు. అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి తావు నాయక్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మండల బాషయ్య, ఏం ఐలయ్య, మండల కమిటీ సభ్యులు బుగ్గ రాములు, మండల సత్తయ్య, దేవరకొండ సత్తయ్య, ఎస్సార్ ఆంజనేయులు, అమీర్పేట సత్యనారాయణ, మొగిలయ్య పాల్గొన్నారు.

# శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఉత్సవాల హుండీ ఆదాయం రూ.47,99,283

- శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్
- ఆలయ ఈఓ శశిధర్ గుప్తా

**పటాన్ చెరు,విశాలభారతి**

సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో శనివారం హుండీ లెక్కింపును ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఐదు రోజుల ఉత్సవాల ఆదాయం మొత్తం రూ.47,99,283 (నలభై ఏడు లక్షల తొంబై తొమ్మిది వేల రెండు వందల ఎనభై మూడు) రూపాయలు వచ్చిందని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, ఆలయ ఈఓ శశిధర్ గుప్తాలు తెలిపారు. ఆలయ హుండీ లెక్కింపు రూ.6,18,694, టికెట్ల ద్వారా వచ్చిన ఆదాయం రూ. 20,50,000, టెండర్ల ద్వారా వచ్చిన ఆదాయం రూ.20,82,116 వచ్చిందని వారు తెలిపారు. ఉత్సవాల లెక్కింపును దేవదాయ శాఖ స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు కొనసాగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, ఈఓ శశిధర్ గుప్తాలు మాట్లాడుతూ.. వచ్చిన ఆదాయాన్ని దేవాలయం అభివృద్ధికి ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. శివాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్ రెడ్డి, పాల్గొన్నారు.



# కరాటే లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెల్ట్ పంపిణీ

- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా, విశాలభారతి:**

మీర్ పేట హెచ్ బి కాలనీ డివిజన్ వార్డ్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కరాటే గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై బెల్ట్ లు అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భవాని షాటకన్ కరాటే అసోసియేషన్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ అండ్ గ్రాండ్ మాస్టర్ పురస్కార్ బ్లాక్ బెల్ట్ నీ ప్రదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం అందరికీ అవసరం అని చిన్నతనంలోనే కరాటే మీద దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. అనంతరం హర్ష వర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, కొత్త రామారావు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి ,కత్తుల రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మైనారిటీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

- బండి రమేష్

**కూకట్ పల్లి,విశాలభారతి:**

మైనారిటీ ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. రేపటి నుంచి ప్రారంభం కానున్న పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మసీదుల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా కోరుతూ నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున శనివారం బాలనగర్లోని పార్టీ కార్యాలయంలో రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో మసీదుల వద్ద అవసరమైన విద్యుత్తు తాగునీరు రహదారులు పారిశుద్ధ్యం వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎక్కడ ఎలాంటి అసౌకర్యం కలగనివ్వకుండా ప్రభుత్వ సహాయంతో పూర్తిస్థాయిలో అన్నిసౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాలకి తక్కువ రేటుకు మందులు

- మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్
- గోపురమణారెడ్డి ఆధ్వర్యంలో జెన్ ఔషధి దివాస్ కార్యక్రమం

**సికింద్రాబాద్, విశాలభారతి:**




ప్రధానమంత్రి భారతీయ జన్ ఔషధీ పరియోజన స్కీమ్ లో భాగంగా దేశమంతటా దాదాపు 14600 పైగా ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ కేంద్రాలు ఏర్పాటు చేశారు.ప్రతి సంవత్సరము జన్ ఔషధీ దివాస్ కార్యక్రమం మార్చి 1 నుండి 7 వరకు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గోపు రమణారెడ్డి భారతీయ జనతా పార్టీ నాయకులు జన్ ఔషధీ కేంద్రాల నిర్వహకులు నేరేడ్మెట్ ఎక్స్ రోడ్డులో జన్ ఔషధీ దివాస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ బీద బడుగు బలహీన వర్గాల వారికి తక్కువ రేటుకు మందులు అందించాలని ఆరోగ్యం పట్ల డబ్బులు ఖర్చు చేయలేనటువంటి వాళ్లకి ఇది ఒక బ్రహ్మాండమైన వరము లాంటిది మార్కెట్ ధరల కన్నా 50 నుండి 90 శాతం తక్కువ ధరలకే మందులు లభ్యమవుతున్నాయి. ఈ కేంద్రాలలో బీపీ షుగర్ కిడ్నీ క్యాన్సర్ ఇతర అనేక రకమైన జబ్బులకు నాణ్యతమైన మందులు గర్భిణీ స్త్రీలకు పోషక సంబంధించినటువంటి పౌడర్స్, టానికులు ,సానిటరీ పాడ్స్ ఒక్క రూపాయికి ఒక్క ప్యాడ్ ఈ కేంద్రాల్లో లభ్యమవుతున్నాయి. ఈ పీఎం బిజెపి ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన స్కీమును ప్రజలందరికీ అందేలా చూడాలని అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకు వచ్చిన ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీర్ పరియోజన స్కీం లో భాగంగా ఈ జన ఔషధీ కేంద్రాలు విస్తృతముగా ఏర్పాటు చేసి ప్రతి ప్రాంతంలో ప్రతి ఒక్కరికి అందుబాటులోకి మందులు తీసుకురావాలని లక్ష్యంతో ముందుకు పోతున్నామని పేర్కొన్నారు. మా ప్రాంతంలో గోపు రమణారెడ్డి అనేక కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేస్తున్నందుకు వారిని అభినందిస్తున్నానని ఎంపీ ఈటెల రాజేందర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీనివాస్, హెలెన్ కిల్లర్ యజమాని ఉమర్ ఖాన్ ,వీకే మహేష్, ధనలక్ష్మి సత్యనారాయణ బాబు, సంగోడి పరమేష్, ప్రసన్న, 136 డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎల్ ఆదిత్య, సుదర్శని,తిరుమల, హోనరి కెప్టెన్ ఆదేశ్ మిశ్రా డీకే సింగ్ మాజీ సైనికులు,అభిమానులు అనేకమంది కార్యకర్తలు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
02.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుంది.

**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:**

హయత్ నగర్ డివిజన్లోని రాఘవేంద్ర కాలనీలో ఉన్నటువంటి గౌతమి ప్లే స్కూల్ నందు ఏర్పాటు చేసినటువంటి సైన్స్ ఫెయిర్ లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులు చేసిన వివిధ ప్రయోగాలను వీక్షించి వారిని ప్రయోగాల గురించి అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా వారు మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్లు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతతో పాటు ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయని,భావితరాలకు ఉపయోగపడే విధంగా వినూత్న ఆలోచనలతో వారిని మరింత ముందుకు వెళ్లేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని ఆయన కోరారు.బిజెపి మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ , డివిజన్ అధ్యక్షులు గంగాని శీను , రాఘవేంద్ర కాలనీ అధ్యక్షులు కోట రవీందర్ , కాలనీవాసులు పాల్గొన్నారు.



## చికెన్ పై సోషల్ మీడియాల అపోహలను నమ్మదు

- **స్నేహ చికెన్ ఉచిత చికెన్ ఎగ్ మేళా**
- **పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**నాచారం,విశాలభారతి:**

మల్లాపూర్ చికెన్ సెంటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత చికెన్ ఎగ్ మేళాలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సోషల్ మీడియాలో సృష్టించే అపోహలను నమ్మదు బాగా ఉడక పెట్టి తింటే ఎలాంటి వైరస్ సోకదు అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రోటీన్ ఇచ్చేది చికెన్, కోడిగుడ్డు మాత్రమే 70 డిగ్రీల వరకు ఉడక పెడితే ఎలాంటి వైరస్ ఉండదని అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థనే( డబ్ల్యూహెచ్ఓ ) చెప్పింది సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మొద్ద రైస్, రోటి కంటే చికెన్ గుడ్డే ఆరోగ్యానికి మేలు. చికెన్ తింటే ఎలాంటి హాని లేదు. నేను కూడా చికెన్ తింటున్నాను. మీరందరూ కూడా తినాలి.ఈ కార్యక్రమంలో మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉస్మాన్ ,అల్లాడి కృష్ణ చికెన్ సెంటర్ యాజమాన్యాలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**మణుగూరు, విశాలభారతి:**





పదవ తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులకు ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం లో పదవ తరగతి పరీక్షల నిర్వహణ పై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 21నుండి ఏప్రిల్ 4వరకు ఉదయం 9గంటల 30నిమిషాల నుండి మధ్యాహ్నం 12గంటల 30నిమిషాల వరకు జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్ష కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 73 పరీక్షా కేంద్రాల్లో 12,282 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షలను నిస్పక్షపాతంగా నిర్వహించేందుకు 73 చీఫ్ సూపరిడెంట్స్, 5 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 7 రూట్ ఆఫీసర్స్, 73 డిపార్టుమెంటల్ ఆఫీసర్స్,26 సెంటర్ కస్టోడియన్స్, 73 సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ నుండి పరీక్ష కేంద్రాలకు ప్రశ్నాపత్రాల రవాణా,పరీక్ష అనంతరం సమాధానపత్రాల బండిల్స్ను పోస్టాఫీసులకు తరలింపు భద్రంగా జరిగేలా బందోబస్తు ఏర్పాటు చేయాలాని పోలీస్ అధికారులకు ఆదేశించారు.తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, విద్యుత్ శాఖ అధికారి మహేందర్, పోలీస్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భక్తుల విశ్వాసం మాటన పూజారుల దోపిడి

- **రామయ్య భక్తుల మనోభావాలను కాపాడండి**
- **ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత**

**మణుగూరు, విశాలభారతి:**



కోదండ రాముడు, అయోధ్య రాముడు, జానకి రాముడు అని, ఆ శ్రీరామచంద్రమూర్తిని భక్తులు ఆర్తితో పిలుచుకునే భద్రాచల క్షేత్రంలో భక్తులను విశ్వాసం మాటన కొందరు పూజారులు నిలువు దోపిడి చేస్తున్నారని, ప్రముఖ సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి అన్నారు. రామయ్య భక్తుల మనోభావాలను కాపాడాలని కోరుతూ.. శనివారం ఆయన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావును ఆయన క్యాంప్ కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర గోదావరి తీరంలో జరిగే పిండ ప్రధానలకు వచ్చే భక్తులను ఆసరాగా చేసుకొని కొంతమంది దేవాలయ అధికారులు, పూజారులు ఓ సంఘంగా ఏర్పడి వారి వద్ద నుండి ఐదు వేల రూపాయలు నుంచి, ఇరవై వేల రూపాయలు వసూలు చేస్తున్నారని, అలాగే అస్తికలు గోదావరి కలపాలంటే మరో పూజ,మరో రేటు అంటూ పిండ ప్రధాన క్రతువు భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పూజారుల దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోతోందని, భద్రాద్రిలో దళారుల బెడద ఎక్కువగా ఉందని, ఆయన ఎమ్మెల్యేకు వివరించారు. భక్తులను దోపిడీ చేస్తున్న పూజారులు,దేవ స్థానం సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని తాను చేసిన విజ్ఞప్తిపై ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సానుకూలంగా స్పందించారని తెలిపారు.



సర్వీస్ రోడ్డు, జాతీయ రహదారి ముందున్న రోడ్డును ఆక్రమించుకొని పార్కింగ్ కు వాడుకుంటున్న సౌత్ ఇండియా షాపింగ్ మాల్ .





మదినగూడ రత్నదీప్ సూపర్ మార్కెట్ ముందు పార్క్ చేసిన వాహనాలు

# పార్కింగ్ పరేషాన్

- **ముంబై జాతీయ రహదారిపైనే వాహనాల నిలిపివేత**
- **తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహన చోదకులు, పాదచారులు.**
- **అక్రమ పార్కింగ్ తొలగించాలని డిమాండ్ చేస్తున్న స్థానికులు,వాహనదారులు**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

మెట్రో నగరాల్లో ఒకటిగా ఉన్న హైదరాబాద్ మహానగరం శరవేగంగా అభివృద్ధిలో దూసుకెళ్తూ అన్ని నగరాలను తలదన్నేలా నగరం నిలుస్తోంది. ఈ నేపథ్యంలో మహానగరంలో బండి తీసుకుని బయటకు వస్తే పార్కింగ్ పెద్ద తలనొప్పిగా మారింది. ముఖ్యంగా బహుళ అంతస్తు భవనాలతో పాటు అన్ని రకాల కమర్షియల్ భవనాలకు సంబంధించి వాటిని నిర్మించే బిల్టప్ ఏరియాలో కనీసం 25 శాతం పార్కింగ్ ఉండాలన్న నిబంధన సక్రమంగా అమలు కాకపోవటం ఇందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. మరోవైపు పెరుగుతున్న రద్దీ, ట్రాఫిక్‌కు అనుగుణంగా రూ.కోట్లు వెచ్చించి స్థల సేకరణ చేస్తూ,రోడ్లను విస్తరించినా, ఆశించిన ఫలితం దక్కడం లేదు. రోడ్లను విస్తరించి, ఫుట్ పాత్‌లను నిర్మిస్తే, వాటిపై వ్యాపార సంస్థలు వెలుస్తున్నాయి. వాటిని తొలగించటంలో వివిధ ప్రభుత్వ శాఖలకు రాజకీయంగా ఒత్తిళ్లు రావటంతో చేసేదేమీ లేక అధికారులు మౌనం వహిస్తున్నారు. బిజీగా ఉండే జీహెచ్ఎంసీ, జల మండలి, హెచ్ఎండీఏ ఆఫీసులతో పాటు విద్యా, ఉపాధి శాఖకు చెందిన ఇతరత్ర కార్యాలయల్లోనూ వచ్చే వాహనాలకు తగిన విధంగా పార్కింగ్ సౌకర్యం లేకపోవటంతో పార్కింగ్ విషయంలో వాహనదారుల మధ్య గొడవలు కూడా జరుగుతున్న సందర్భాలున్నాయి.వాహనాలు రోజురోజుకి పెరుగుతున్నా,ఆ సంఖ్యకు తగిన విధంగా పార్కింగ్ పెరిగే అవకాశం లేకపోవడంతో ఎటు చూసిన అక్రమ పార్కింగ్‌లే దర్శనమిస్తున్నాయి.పార్కింగ్ సక్రమంగా లేకపోవడం, పార్కింగ్ ఫుల్ అయి వాహనం లోపల చిక్కకుపోవటం వంటి ఘటనల నేపథ్యంలో పలు ఫంక్షన్లు, ఎగ్జిబిషన్లు వంటి ప్రదర్శనలకు కార్లున్న వారు సైతం వాటిని తీయకుండా ఆటోల్లో వెళ్తున్నారంటే నగరంలో పార్కింగ్ సమస్య ఎంత తీవ్రంగా ఉందో అంచనా వేయవచ్చు.

**వ్యాలెట్ పార్కింగ్‌తో దిద్దుబాటు..**

మహానగరంలోని రెసిడెన్షియల్, కమర్షియల్ ఏరియాల్లో నిర్మితమవుతున్న భవనాలు, కమర్షియల్ భవనాల్లో వాటిని నిర్మించే ఏరియాలో కనీసం 25 శాతం పార్కింగ్‌కు కేటాయించాలన్న నిబంధనకు విరుద్ధంగా నిర్మించిన భవనాల్లో కార్యకలాపాలు కొనసాగేందుకు,ఆ భవనానికి సమీపంలో వ్యాలెట్ పార్కింగ్‌ను ఏర్పాటు చేసి దిద్దుబాటు చర్యలు చేపడుతుందే తప్పా, పార్కింగ్ సౌకర్యం కేటాయించని భవనాలపై చర్యలు తీసుకోవటం లేదన్న విమర్శలు వెల్లువెత్తున్నాయి. ముఖ్యంగా హోటళ్లు, రెస్టారెంట్లు, బార్లు వంటి కమర్షియల్ భవనాలను నిర్మించిన ఏరియాలో 25 శాతం పార్కింగ్ లేకుంటే ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయటం వంటి చర్యలను గతంలో చేపట్టిన జీహెచ్ఎంసీ ఇప్పుడు మాత్రం పట్టించుకోవటం లేదు. ఫలితంగా నిన్నమొన్నటి వరకు రోడ్డుకి ఇరువైపులా కన్పించే అక్రమ పార్కింగ్ ఇపుడు రోడ్డు మధ్యలోకి వచ్చేసింది. ఇలాంటి సీన్లు ఎక్కువగా హైదర్ నగర్,మియాపూర్, చందానగర్,మాదాపూర్,హైటెక్ సిటీ, కొండాపూర్,గచ్చిబౌలి,తో పాటు దాదాపు అన్ని మెయిన్ రోడ్లు, సర్వీస్ రోడ్లలోనూ కన్పిస్తున్నాయి. కమర్షియల్ కాంప్లెక్సులు కొన్నింటిలో జీహెచ్ఎంసీ నిబంధనల ప్రకారం పార్కింగ్ సౌకర్యమున్నా, వాటిని పెయిడ్ పార్కింగ్‌లుగా చెలామణి చేస్తూ వాహనదారులను దోచుకుంటున్నారు. జీహెచ్ఎంసీ ప్రేక్షక పాత్ర పోషిస్తుంది.అక్రమా ఫుట్ పాత్ పార్కింగ్ తతంగాన్ని పట్టించుకోకపోవటం వారి విధి నిర్వహణకు నిదర్శనమన్న విమర్శలున్నాయి.

**ఛార్జీల బాదుడు..**

మహానగరంలో పేరుగాంచిన పలు షాపింగ్ కాంప్లెక్సులు, హోటల్స్, బార్, రెస్టారెంట్లు వంటి ఇతర వ్యాపార సంస్థల్లో జీహెచ్ఎంసీ పెయిడ్ పార్కింగ్‌ను అందుబాటులోకి తెచ్చిన సంగతి తెల్సిందే. వీటిలో సగం శాతం మహిళలకు కేటాయించినా, నేడు ఈ కాంట్రాక్టు మొత్తం పార్కింగ్ మాఫియా చేతుల్లోకి వెళ్లిపోయినట్లు సమాచారం. బడా షాపింగ్ కాంప్లెక్సుల్లో ద్విచక్రవాహనానికి రెండు గంటల పార్కింగ్‌కు రూ.20, కారుకు రూ.50 వసూలు చేస్తున్నా, పట్టించుకునే వారే కరువయ్యారు. కొద్ది ఏళ్ల క్రితం ఈ రకమైన పార్కింగ్ దోపిడీపై బల్దియా చర్యలు చేపట్టినా, వాటి అమలు అంతంతమాత్రమే.

**అమలు కాని నో పార్కింగ్..**

ట్రాఫిక్ సమస్య నివారణను దృష్టిలో పెట్టుకుని నగరంలోని పలు చోట్ల ట్రాఫిక్ పోలీసులు నో పార్కింగ్ బోర్డులను ఏర్పాటు చేసినా, నిబంధనలు ఏ మాత్రం అమలు కావటం లేదు. నో పార్కింగ్ జోన్‌లోనూ వాహనాలను పార్కింగ్ చేస్తున్నా,విధి నిర్వహణలో ఉన్న పోలీసులు కనీసం ప్రశ్నించలేకపోతున్నారు. ప్రతి కమర్షియల్ కాంప్లెక్స్, సందడి ఎక్కువగా ఉండే షాపుల నుంచి ట్రాఫిక్ పోలీసులు నెలసరి మామూళ్లు తీసుకుంటూ మౌనం వహించటం ఒక కారణమైతే, కొందరు బడా బాబులు, ప్రజాప్రతినిధులకు చెందిన వ్యాపార సంస్థలు కావటం వల్ల వారెలాంటి చర్యలు తీసుకోకపోవటం మరో కారణంగా చెప్పవచ్చు.ఇప్పటికైన అక్రమ పార్కింగ్ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు



మైత్రీ నగర్ కాలనీలోని అంతర్గత రహదారిపై పార్కు చేసిన వాహనాలు.



ఓ ప్రైవేట్ ఆసుపత్రి ముందు అక్రమ ప్రార్కింగ్..

# మాదిగ అమరవీరులకు నివాళి

**నూతనకల్, విశాలభారతి:**





ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు పార్లమెంట్లో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించకుండా ఎస్సీ వర్గీకరణ పై హామీ ఇచ్చి కాలయాపన చేస్తూ తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న నాటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మాదిగల ఆగ్రహానికి గురై గాంధీభవపై దాడి చేసిన ఘటనలో ప్రమాదావ శత్తు తీవ్రంగా గాయపడి మృతి చెందిన పొన్నాల సురేంద్ర మాదిగ. దామోదర్ మాదిగ, మహేష్ మాదిగ , హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడిలో భాగంగా పోలీస్ లాఠీ చార్జ్‌లో గాయపడి మృతి చెందిన భారతి మాదిగ చిత్రపటాలకు పూలమాలవేసి నూతనకల్ మండల కేంద్రంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉమ్మడినల్గొండ జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు పాల్వాయి బాలయ్య మాదిగ , ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి పరుష రాములు మాదిగ , హాజరై మాట్లాడుతూ.. ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాములో ఎస్సీ వర్గీకరణపై తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా గాంధీభవన్ పై దాడి చేసిన ఘటనలో ప్రమాదవశత్తు కాలి తీవ్ర గాయాలతో మర్చి 1వ తేదీన మరణించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ నూతనకల్ మండల అధ్యక్షులు గంగాధరి లక్ష్మికాంత్ మాదిగ, ఉపాధ్యక్షులు గంట రవిశంకర్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి నకరికంటి మనోజ్ మాదిగ, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి జాన్ విల్సన్ మాదిగ, ఎం ఈ ఎఫ్ తుంగతుర్తి డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇరుగు సోమయ్య మాదిగ, ఎం ఈ ఎఫ్ ఎఫ్నూతనకల్ మండల అధ్యక్షులు ఇరుగు ముత్తయ్య మాదిగ పాల్గొన్నారు.

## అందరూ ధర్మమార్గంలో నడవాలి

- **కల్కి భగవాన్ మహారాజు**

**రంగారెడ్డి, విశాలభారతి:**



ఢిల్లీలో బంజారా నేషనల్ లెవెల్ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రంగారెడ్డి జిల్లా అమంగల్ మండల కి చెందిన కల్కి భగవాన్ మహారాజ్ ను ఢిల్లీలో స్పీకర్ హోమ్ బిర్లా రాజస్థాన్, అమృత పద్నవిష్ ఘన స్వాగతం పలికారు. ఢిల్లీలో జరిగిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో కల్కి భగవాన్ మహారాజ్ పాల్గొని అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ధర్మ మార్గంలో నడవాలని పితోపదేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక ఎక్స్ ఎంపీ ఉమేష్ జా దవ్, నేషనల్ ఆల్ ఇండియా బంజారా సంఘం శంకర్ పవర్, డాక్టర్ అవినాష్ జాదవ్ ఎమ్మెల్యే కర్ణాటక, భక్తులు, సాధువులు, సంతులు, పెద్ద సంఖ్యలో సంఖ్యలో పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
02.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి

- జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కంబాల శ్రీనివాస్

గరిడేపల్లి, విశాలభారతి: రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని, పోరాటాలు నిర్వహించడం ద్వారానే రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయి తప్ప వేరే మార్గం లేదని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ రైతులను కోరారు. ఈరోజు గరిడేపల్లి మండలం గానుబండలో జరిగిన గ్రామ రైతు సంఘం మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరు గాలం కష్టపడి ఎండనకా వాననకా, చేమటోడ్చి కష్టపడి పనిచేస్తున్న రైతుకు,కనీసం గిట్టుబాటు ధర ఇవ్వకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, రైతులను మోసం చేస్తున్నాయని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయినాయని ఆయన అన్నారు. స్వామి నాదన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తామని, రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇప్పటికి మూడోసారి అధికారంలోకి వచ్చినా కూడా ఆ సిఫారసులను నేటికీ ఆమోదించటం కానీ అమలు చేయడం కానీ చేయలేదని ఆయన అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని ఢిల్లీ నడిబొడ్డున సంవత్సరాలు తరబడిగా రైతులు పోరాటాలు చేస్తున్నా, కేంద్ర ప్రభుత్వం రైతులతోగానీ,రైతు నాయకులతో గానీ చర్చలు జరపలేదని, కనీసం గిట్టుబాటు ధరను ఇవ్వలేదని,రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చులకనకు ఇది నిదర్శనం అన్నారు.అంబానీ ఆదానీలకు వేల కోట్ల రూపాయల సబ్సిడీలు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం, అందరికి అన్నం పెట్టే రైతుల పట్ల ఇటువంటి విధానాన్ని అవలంబించడం దారుణమని ఆయన అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కావాలన్నా రైతుల ఎరువుల, మరియు ఇతర పెట్టుబడి ధరలు, రోజు రోజుకు పెరిగి పోతున్నాయని వాటి ధరలు తగ్గాలన్న, రైతులు ఎదుర్కొంటున్న, సమస్యలు పరిష్కారం కావాలన్నా,రైతులు మొత్తం ఐక్యమై పోరాటాలను నిర్వహించి కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి తమ కోరికలను నెరవేర్చుకోవాలని ఆ విధానం తప్ప గత్యంతరం లేదని ఆయన అన్నారు. ఈ మహాసభలో సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు మెండే వెంకటేశ్వర్లు, పోకల ఆంజనేయులు, షేక్ నబిసాహెబ్,గోధుమల అచ్చయ్య, ముండ్ల కోటయ్య, పోకల నర్సింహారావు, పంగ సైదయ్య, కీసర శేసమ్మ, నందిపాటి కాషాయ్య, పోకల సాంబయ్య, జానపటి శ్రీను, రెబ్బా పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.




# నూతన బార్ అసోసియేషన్ హాల్‌ను ప్రారంభం

- హయత్ నగర్ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహణ.
- ముఖ్య అతిథిగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. విజయసేన్ రెడ్డి

పెద్ద అంబర్పేట్, విశాలభారతి: హయత్ నగర్ కోర్టు కాంప్లెక్స్‌లో నూతనంగా నిర్మించిన బార్ అసోసియేషన్ హాల్‌ను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. విజయసేన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై హాల్‌ను ప్రారంభించి,న్యాయవాద వృత్తి మహత్యాన్ని వివరిస్తూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ పి. శామ్ కోసి, అలాగే అడ్మినిస్ట్రేటివ్ జడ్జి ఆర్.ఆర్. జిల్లా శశిధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హయత్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు బిక్షపతి గౌడ్, జనరల్ సెక్రటరీ ఎన్. సంతోష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. న్యాయవాద వృత్తికి కొత్త ప్రేరణ,ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ, నూతన బార్ హాల్ నిర్మాణం న్యాయవాదులకు మరింత సౌలభ్యం కలిగిస్తుందన్నారు. న్యాయవాద వృత్తి ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తుందని, న్యాయసేవలను అందించడంలో న్యాయవాదులు మరింత నిబద్ధతతో పని చేయాలని సూచించారు. భారీగా హాజరైన న్యాయవాదులు నూతన హాల్ నిర్మాణానికి సహకరించిన అధికారులకు, న్యాయవాదులకు, సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కొత్త హాల్ ప్రారంభంతో న్యాయవాదులకు మరిన్ని వసతులు అందుబాటులోకి వచ్చాయని, ఇది వారి వృత్తి జీవితాన్ని మరింత మెరుగుపరుస్తుందని హయత్ నగర్ బార్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హయత్ నగర్ సిఐ, అబ్దుల్లాపూర్ మెట్ సిఐ, ట్రాఫిక్ పోలీసులు, కోర్టు సిబ్బంది, మహిళా న్యాయవాదులు,న్యాయవాద వృత్తిలో ఉన్న అనుభవజ్ఞులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్లు సరఫరా చేసే వాహనాల తనఖీ



ఆమనగల్లు,విశాలభారతి : ఆమనగల్లు ప్రాంతం నుంచి వివిధ జిల్లాలకు తాటి ,ఈత కల్లు సరఫరా చేసే వాహనాలను శనివారం కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో జాతీయ రహదారిపై తనఖీ చేసినట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్యా చౌహాన్ చెప్పారు. వాహనాల్లోని కల్లును అక్కడికక్కడే పరీక్షలు నిర్వహించి ఎలాంటి కల్తీ లేదని నిర్ధారించినట్లు ఆయన పేర్కొన్నారు.మరికొన్ని శాంపిల్స్ ను హైదరాబాద్ కెమికల్ ల్యాబ్కు పరీక్షల నిమిత్తం పంపినట్లు తెలిపారు.







# రోడ్డెక్కిన విద్యార్థుల తల్లిదండ్రులు

- అధిక ఫీజులు వసూలు చేస్తున్న జీ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి
- ఒకేసారి 30 నుండి 50% ఫీజు పెంపుపై తల్లిదండ్రుల నిరసన
- విజయవాడ జాతీయ రహదారిపై బైఠాయింపు భారీగా ట్రాఫిక్ జామ్

పెద్ద అంబర్ పేట్,విశాలభారతి: రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లోని జి హై స్కూల్ యాజమాన్యం పై విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం భారీగా ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ స్లాబ్ సిస్టం అని చెబుతూ ఒక్కొక్క తరగతికి ఒక్కొక్క విధంగా రాబోయే విద్యా సంవత్సరానికి 30 % నుండి 50% వరకు ఫీజులు పెంచారంటూ హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై విద్యార్థుల తల్లిదండ్రులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఎటువంటి ప్రాథమిక సమాచారం లేకుండా ఫీజులు పెంచడంపై భారీగా నిరసనలు ధర్నాలు నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యపు ధోరణిని నిరసిస్తూ జి హై స్కూల్ నుండి విజయవాడ జాతీయ రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఫీజులు తగ్గించాలని గతంలో ఎన్నిసార్లు చెప్పినా యాజమాన్యం పట్టించుకోవడంలేదని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వేలకు వేలు ఫీజులు పెంచుకుంటూ, తల్లిదండ్రుల రక్తం తాగుతూ వారి ఖజానా నింపుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల నిర్లక్ష్యపు ధోరణిపై గతం లో డీఈవో, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినా మాకు తగిన న్యాయం జరగలేదని వెంటనే ప్రస్తుత ప్రభుత్వం చొరవ తీసుకొని అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకొని తల్లిదండ్రులకు, విద్యార్థులకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. అనైతికంగా తల్లిదండ్రులకు ఎటువంటి సమాచారం లేకుండా అధిక మొత్తంలో పెంచిన ఫీజులను వెంటనే ప్రభుత్వ నిబంధనల ప్రకారం 10% కంటే తక్కువగా పెంచిన ఫీజులను కుదించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. లేదంటే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని తల్లిదండ్రులు హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వం, సంబంధిత అధికారులు జి స్కూల్ యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.







# జీవద్వజ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్న మీలా దంపతులు

సూర్యాపేట,విశాలభారతి: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో మూడు రోజులపాటు జరగనున్న జీవద్వజ పునర్ ప్రతిష్ట వేడుకల్లో భాగంగా మొదటి రోజు శనివారం సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్, విజయ కుమారి దంపతులు శ్రీ సంతోషిమాత అమ్మ వారిని దర్శించుకొని జీవద్వజ పునర్ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్నారు. దేవాలయ కమిటీ



సభ్యులు అమ్మవారి ప్రతిమ, శేష వస్త్రం, పట్టు వస్త్రాలు సమర్పించి ఘనంగా సన్మానించారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 3న జరుగు జీవద్వజ పునర్ ప్రతిష్ట వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలిపారు. శ్రీ సంతోషిమాత అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషి మాత దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ కమిటీ పబ్బా ప్రకాశరావు, నరేంద్రుని విద్యాసాగర్ రావు, దేవరశెట్టి సోమయ్య, మహంకాళి ఉపేందర్, ముదిరెడ్డి లింగారెడ్డి, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, ఉగ్గం రాములు,జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు కక్కీ రేని చంద్రశేఖర్ మహిళా భక్తులు కక్కిరేని పద్మ, కర్నాటి సూర్య కళ, మహంకాళి కవిత, గోపారపు స్వరూప రాణి, ముదిరెడ్డి ప్రభావతి ,బచ్చు నీరజ, ఓరుగంటి కరకరత్నం , జగదీశ్వరి, బచ్చు పురుషోత్తం పాల్గొన్నారు.

# మాదిగ అమరుల కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకోవాలి

- మాదిగ అమరుల స్మారక స్థూపం ఏర్పాటు చేయాలి
- శమీమ్ అక్తర్ రిపోర్టులోనున్న తప్పులు సరిదిద్ది శాస్త్రీయబద్ధంగా వర్గీకరణ చట్టం చేయాలి
- మంత్రివర్గ విస్తరణలో ఇద్దరు మాదిగలకు మంత్రి పదవులు ఇవ్వాలి
- మందకృష్ణ మాదిగ



విశాలభారతి, ఓయూ: రెండు తెలుగు రాష్ట్రాలల్లో మాదిగ అమరవీరుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఎంఆర్ పిఎస్ అధ్యక్షుడు ,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కోరారు. శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాలలో ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ లక్ష్యమైన SC రిజర్వేషన్ల వర్గీకరణ న్యాయబద్ధమైనది కనుకనే తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మాదిగ అమరవీరులు పోరాడారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలకు గత ప్రభుత్వం పది లక్షల రూపాయలు, గృహస్థలాలు, ఉద్యోగాలు కేటాయించినట్లుగానే మాదిగ అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుకు విజ్ఞప్తి చేశారు. ట్యాంక్ బండ్ జలదృశ్యం వద్ద తెలంగాణ అమరవీరులకు స్మారక స్థూపం నిర్మించినట్టుగానే మాదిగ అమరవీరులకు హైదరాబాదులో ఐదు ఎకరాలలో స్థలాన్ని కేటాయించి స్థూపాన్ని నిర్మించాలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసమే అసువులు బాసిన మాదిగ అమరవీరుల దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 1న జరుపుతున్నట్లు చెప్పారు. ఎస్సీలలోని అన్ని కులాలకు వారి వెనుకబాటుతనం, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలని, గత ప్రక్రియలో జరిగిన పొరపాటులను, తప్పులను సరిదిద్దాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారు.శమీమ్ అక్తర్ రిపోర్టులో ఉన్నటువంటి తప్పులు పొరపాటులను సరిదిద్ది శాస్త్రీయబద్ధంగా వర్గీకరణ చేసి చట్టం తీసుకురావాలని,మంత్రివర్గ విస్తరణలో ఇద్దరు మాదిగలకు మంత్రి పదవులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిధులుగా మాజీ ఎంపీ వెంకటేష్ నేతకాని, తెలంగాణ క్రాంతి దళ్ పృధ్వీరాజ్ యాదవ్, తెలంగాణ విట్టల్, మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇస్మాయిల్, సురేందర్, దరువు ఎల్లన్న,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ పాల్గొని ప్రసంగించారు.ఓయూ ప్రొఫెసర్ ఎర్ర జహంగీర్, నలిగంటి శరత్ చమార్,డాక్టర్ వరంగల్ రవి, ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ,అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, జాతీయ కార్యదర్శి డాక్టర్ పల్లెర్ల సుధాకర్ మాదిగ, తోకల చిరంజీవి మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బైరపోగు శివకుమార్ నాగేశ్వరరావు, జంగిలి దర్శన్, వలిగొండ నరసింహ, తాళ్ల అజయ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# భూమిలేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింప చేయాలి.
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్లూరి గోవింద్

సూర్యాపేట,విశాలభారతి: పట్టణ ప్రాంతాలలో నివాసముంటున్న భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింపజేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎల్లూరి గోవింద్, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు భూమిలేని పేదలందరికీ ఏడాదికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్న నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న భూమిలేని పేదలకు మాత్రమే ఈ పథకానికి అర్హులని చెప్పడంలో అర్థం లేదన్నారు. పట్టణంలో ఉన్న నిరుపేదలు పేదలు కాదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని మార్చుకొని పట్టణంలో భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేసే చర్యలు చేపట్టాలని కోరారు. లేని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పట్టణ ప్రాంత పేదలను ఆదుకునేందుకు ప్రభుత్వం కేరళ వామపక్ష ప్రభుత్వం తరహాలో పట్టణ ప్రాంత ప్రజలకు ఉపాధి హామీని అమలు చేయాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి కి సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ టౌన్ కమిటీ సభ్యులు అర్వపల్లి లింగయ్య, వట్టే ఎర్రయ్య, మాధగోని మల్లయ్య, నాయకులు ఏర్పుల సైదమ్మ, నల్ల మేకల రామ్ కుమార్, బుద్ధ సంతోష్ పాల్గొన్నారు.

cinema updates

# సౌత్ లో కంటిన్యూ అవడం చాలా కష్టం



రీర్ స్టార్టింగ్ నుంచి విభిన్న పాత్రలు ఎంచుకుంటూ తనదైన గుర్తింపు తెచ్చుకుని మంచి నటిగా కొనసాగుతుంది హీరోయిన్ జ్యోతిక. మొదట హిందీ సినిమాతో కెరీర్ ను స్టార్ట్ చేసిన జ్యోతికకు అక్కడ అనుకున్న స్థాయి సక్సెస్, ఆఫర్లు రాలేదు. అదే టైమ్ లో జ్యోతికకు సౌత్ నుంచి ఓ సినిమా ఆఫర్ రావడంతో దానికి సైన్ చేసింది. జ్యోతిక తమిళంలో చేసిన మొదటి సినిమాను సూర్యతో కలిసి చేసింది. ఆ సినిమా తర్వాత తనకు వరుస ఆఫర్లు రావడంతో కోలీవుడ్ లోనే సెటిలైపోయింది జ్యోతిక. హీరో సూర్యను ప్రేమించి పెళ్లి చేసుకుని మధ్యలో కొంచెం బ్రేక్ తీసుకున్న జ్యోతిక తర్వాత మళ్లీ సినిమాలు చేయడం మొదలుపెట్టింది. కోలీవుడ్ లో సెటిల్ అయ్యాక బాలీవుడ్ వైపు చూడటమే మానేసింది జ్యోతిక. కానీ గతేడాది మళ్లీ మాధవన్ తో కలిసి సైతాన్ సినిమాతో బాలీవుడ్ లోకి రీ ఎంట్రీ ఇచ్చిన జ్యోతిక ఆ మూవీతో మంచి హిట్ అందుకుంది. పాతికేళ్ల తర్వాత హిందీలో చేసిన సైతాన్ తర్వాత జ్యోతిక కు బాలీవుడ్ లో మంచి ఆఫర్లు వస్తున్నాయి. ఇటీవలే డబ్బా కార్టెల్ అనే వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకొచ్చింది జ్యోతిక. ఈ వెబ్ సిరీస్ ప్రమోషన్స్ లో భాగంగా జ్యోతిక దక్షిణాది చిత్ర పరిశ్రమ గురించి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో నటిగా కంటిన్యూ అవడం చాలా కష్టమని ఆమె పేర్కొన్నారు. 28 ఏళ్లకే ఇద్దరు పిల్లలకు తల్లినయ్యాని చెప్తున్న జ్యోతిక, ఆ తర్వాత కూడా ఎన్నో భిన్న పాత్రలు చేస్తూ సినిమాల్లో నటిస్తున్నానని, కానీ తనకు ఇప్పటివరకు ఏ స్టార్ హీరో పక్కన నటించే ఛాన్స్ రాలేదని తెలిపారు. సౌత్ లో ఎవరైనా కొత్త డైరెక్టర్లతో సినిమాలు చేయడంటే అది చాలా పెద్ద ఛాలెంజేనని, అప్పట్లో బాలచందర్ లాంటి డైరెక్టర్లు, పెద్ద పెద్ద ప్రొడ్యూసర్లు లేడీ ఓరియెంటెడ్ సినిమాలు తీసేవాళ్లు. కానీ ఈ రోజుల్లో అలా ఎవరూ తీయట్లేదని, స్టార్ హీరోలతోనే సినిమాలు తీస్తున్నారని, సౌత్ లో లేడీ ఓరియెంటెడ్ సినిమాలు రావడం పూర్తిగా తగ్గిపోయిందని, దానికి బడ్జెట్ తో పాటూ మహిళల వయసు కూడా ఓ కారణమని తెలిపారు. అంతేకాదు, సౌత్ లో మహిళల కోసం మంచి కథలు రాసే రైటర్లు సైతం తగ్గిపోయారని, అందుకే దక్షిణాదిలో నటిగా ఎదగడమంటే ఒంటరిగా పోరాటం చేయడమేనని ఆమె తెలిపారు. సౌత్ లో పలు సినిమాల్లో నటించి చాలా కాలం పాటూ స్టార్ హీరోయిన్ గా కొనసాగిన జ్యోతిక ఇప్పుడు సౌత్ సినీ ఇండస్ట్రీపై ఇలాంటి కామెంట్స్ చేయడంతో ఈ విషయం నెట్టింట హాట్ టాపిక్ గా మారింది.

# ప్రేమలు హీరోయిన్‌ది మామూలు లక్ కాదు!



ప్రేమలు సినిమాతో ఆడియన్స్ దృష్టిని విపరీతంగా ఆకట్టుకుంది మమితా బైజు. లవ్ డ్రామాగా వచ్చిన ఈ సినిమాలో మమిత ఇన్నోసెన్స్, అల్లరితనం, నేచురల్ యాక్టింగ్ తో అందరినీ ఆకట్టుకుంది. మొదటి సినిమానే హిట్ అవడంతో మమితాకు అవకాశాలు వరుసపెట్టి వస్తున్నాయి. ప్రేమలు మూవీ మలయాళ, తెలుగు, తమిళ సినిమాల్లో రిలీజవడం వల్ల అమ్మడుకి అన్ని భాషల నుంచి ఛాన్సులొస్తున్నాయి. మమిత ఇప్పటికే పలు సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. జీవీ ప్రకాష్ కుమార్ సరసన రెబల్ సినిమాతో తమిళ ఇండస్ట్రీకి పరిచయమైన మమిత రెండో సినిమాకే స్టార్ హీరో విజయ్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ప్రస్తుతం దళపతి విజయ్ నటిస్తున్న జన నాయగన్ సినిమాలో మమిత చాలా కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే మమిత లక్ ఇక్కడితో ఆగిపోలేదు. తాజాగా అమ్మడు మరో క్రేజీ ఆఫర్ అందుకుంది. హీరోగా, దర్శకుడిగా సక్సెస్‌లతో దూసుకెళ్తున్న ప్రదీప్ రంగనాథన్ సినిమాలో మమిత ఛాన్స్ కొట్టేసినట్టు తెలుస్తోంది. సుధా కొంగర దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్ గా వర్క్ చేసిన కీర్తీశ్వరన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నట్టు సమాచారం. టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మించనుండగా, త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడనుంది. లవ్ టుడే, రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ సినిమాలతో మంచి ఫాలోయింగ్ తెచ్చుకున్న ప్రదీప్ రంగనాథన్ పక్కన హీరోయన్ గా నటించడమంటే అమ్మడు మంచి అవకాశం దక్కించుకున్నట్టే. అది కూడా మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో. సౌత్ లో వరుస సక్సెస్‌లతో తమ బ్యానర్ స్థాయిని పెంచుకుంటూ వెళ్తున్న మైత్రీ సంస్థలో మమితా ఛాన్స్ దక్కించుకోవడం కూడా అదృష్టమనే చెప్పాలి. సినిమా హిట్ అయితే మమిత క్రేజ్ ఎక్కడికో వెళ్లిపోవడం ఖాయం.

# నాని ఊచకోత..



నాని హీరోగా తెరకెక్కుతున్న హిట్ 3 పై మంచి బజ్ క్రియేట్ అయింది. ఇటీవల విడుదలైన టీజర్‌కు పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో, ఈ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే ఈ సినిమాకు దర్శకుడు శైలేష్ కొలనూ తన మార్క్ టేకింగ్‌తో ఆసక్తికరమైన మూడ్ సెట్ చేశాడు. ముఖ్యంగా, ఈసారి నాని పాత్ర మరింత ఇన్టెన్స్‌గా ఉంటుందని విలన్స్ ను ఊచకోత కోయనున్నట్లు టీజర్ ద్వారా అర్థమవుతోంది. ఈ సినిమాకు తెలుగు రాష్ట్రాల్లో మంచి డిమాండ్ ఉండేలా కనిపిస్తోంది. థియేట్రికల్ డీల్స్ విషయంలో ముందుగానే దిల్ రాజు ముందంజ వేశారని సమాచారం. దిల్ రాజు గతంలో సరిపోదా శనివారం సినిమా తెలుగు రాష్ట్రాల హక్కుల్ని 30 కోట్లకు కొనుగోలు చేసినప్పటికీ, అనుకున్నంత లాభాలు మాత్రం రాలేదు. బాక్సాఫీస్ వద్ద సినిమా డీసెంట్ రన్ ఇచ్చినా, పెట్టుబడి తిరిగి వచ్చాక కేవలం 2-3 కోట్ల మేరే లాభం తెచ్చిపెట్టింది. ఇక ఇప్పుడు హిట్ 3 టీజర్‌ను బట్టి చూస్తే, ఈ సినిమా అంచనాలు మరింత పెరిగాయి. దిల్ రాజు ముందుగానే నాని, వాల్ పోస్టర్ సినిమాతో చర్చించి రెండు తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. హిట్ 3లో నాని పాత్ర ఒక పవర్‌ఫుల్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. మొదటి రెండు పార్ట్‌ల కంటే ఎక్కువ యాక్షన్, థ్రిల్ ఎలిమెంట్స్ ఈ సినిమాలో ఉండనున్నాయట. ఈ సారి ఈ సినిమాకు తెలుగు రాష్ట్రాల్లో 30 కోట్ల కంటే ఎక్కువ బిజినెస్ అవ్వొచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే, ఈ బిజినెస్ దిల్ రాజుకు ఎంత వరకు లాభాలు తెస్తుందో చూడాలి. ఇటీవల దిల్ రాజు బ్యానర్ పెద్దగా విజయాలు నమోదు చేయలేకపోయింది. సంక్రాంతికి వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా మాత్రమే మంచి ప్రాఫిట్స్ ఇచ్చింది. ఇక గేమ్ ఛేంజర్ భారీ బడ్జెట్ సినిమాగా వచ్చి వందల కోట్లు పోగొట్టింది. అందుకే, చిన్న మధ్య తరహా సినిమాలతో దిల్ రాజు మళ్లీ ట్రాక్‌లోకి రావాలని చూస్తున్నాడు. హిట్ 3 లాంటి ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ సినిమా ప్రస్తుతం ఆడియెన్స్‌కి బాగా కనెక్ట్ అయ్యే జానర్. ఈ సినిమాకు ముందు రెండు పార్ట్‌లు మంచి పేరు తెచ్చిన నేపథ్యంలో, ఈసారి మరింత మంచి బిజినెస్ అవుతుందనే నమ్మకంతో దిల్ రాజు ముందుగానే థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.